సూర్య
17వ వసంతంలోకి
నేటి దినపత్రిక
అనంతపురం జిల్లా | శ్రీ సత్యసాయి జిల్లా
గురువారం | 28 డిసెంబరు 2023 | పేజీలు 11

# శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి హుండీ లెక్కింపు



**గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు మండలం కసాపురం గ్రామం శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి వారి హుండీ లెక్కింపు బుధవారం ఆలయాధికారుల ఆధ్వర్యంలో నిర్వహించారు. శ్రీ స్వామి వారి హుండీలు తెరచి లెక్కింపు చేయగా రూ.57,08,187ల నగదు, అన్నదానం వద్ద ఉన్న హుండీ ద్వారా రూ.48622ల నగదు, సింగపూర్ డాలర్లు 10, సౌదీ అరేబియా 5రియాల్స్, యుయస్ఏ - 41డాలర్స్ వచ్చాయాన్న రు. మరియు బంగారు-000-050 గ్రాములు - 000 మిల్లీ గ్రాములు, వెండి - 03-కేజీలు-150- గ్రాములు - 000 వచ్చినదని దేవాలయము కార్యనిర్వహణాధికారి పట్టెం గురుప్రసాద్ తెలియచేశారు. (ఈ మొత్తము తేది.14. 11.2023 నుండి తేది.26. 12.2023 వరకు అనగా 44 రోజులకు) కమీషనర్, దేవదాయశాఖ, విజయవాడ వారు జారీచేసిన సర్క్యులర్ ఉత్తర్వులను అనుసరించి హుండీలను లెక్కించడం జరిగిందన్నారు. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి ధర్మకర్తల మండలి ఛైర్మన్, మరియు ధర్మకర్తల మండలి సభ్యులు, దేవదాయశాఖ తనిఖీదారు, ఉరవకొండ వారు, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు, మండీ బజార్, గుంతకల్ బ్రాంచ్ సిబ్బంది వారు, పోలీస్ వారు, హనుమాన్ సేవాసమితి (ఆర్.టి.సి.), గుంతకల్లు, శ్రీ వీరభద్ర సేవాసమితి సభ్యులు, బళ్ళారి వారు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# తాడిపత్రిలో ఉద్రిక్తత

- రోడ్డుపై బైఠాయించిన మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి
- సిబి రోడ్డులో ఎల్ఈడి లైట్ల ఏర్పాటుకు అధికారులు అడ్డగింత
- తీవ్రస్థాయిలో మండిపడిన జేసి
- ప్రజల ప్రయోజనాలు పట్టవా అంటూ నినాదాలు





**తాడిపత్రి, మేజర్ న్యూస్ :** తాడిపత్రిలో పోలీసులు ఓవరాక్షన్ చేశారు. ప్రజలకు సౌకర్యవంతమైన పట్టణంలోని సిపి రోడ్డులో ఎల్ఈడి లైట్లను రూ. 15 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసేందుకు మునిసిపల్ ఛైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి చొరవ చూపారు. దీనికి రెండు రోజుల క్రితమే ఆయన వాటిని ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకున్నారు. రోడ్డు వెంబడి ఉన్న పోళ్లకు ఇటీవల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సామాజిక సాధికార బస్సుయాత్రకు సంబంధించిన జెండాలను పెద్ద ఎత్తున వైఎస్సార్సీపీ నాయకులు ఏర్పాటు చేశారు. దీంతో మున్సిపల్ ఛైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి వాటిని తొలగించి అక్కడ ఎల్ఈడి లైట్లు ఏర్పాటు చేస్తామన్నారు.

దీంతో ట్రైనీ డిఎస్పి హేమంత్ కుమార్ తనకు రెండు రోజుల సమయాన్ని అందించాలని వాటిని తొలగించేందుకు చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. దీంతో జెసి వేచి చూసి బుధ వారం ఉదయం సిబి రోడ్డుకు చేరుకోగా ఆయనను పోలీసులు తమ ఓవరాక్షన్‌తో అడ్డుకున్నారు. దీనికి సంబంధించి మున్సిపల్ కమిషనర్ ఆర్డిఓతో కలిసి మాట్లాడుతున్నామని సమయం వేచి చూడాలని తెలియ జేశారు. దీంతో ఆగ్రహించిన జెసి ప్రభాకర్ రెడ్డి రోడ్డుపైనే బైఠాయించి తన నిరస వ్యక్తం చేశారు.

04 పేజీలో

# జిల్లాలో ఆధార్ లేని పౌరులు, చిన్నారులు ఉండకూడదు

## జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు



**పుట్టపర్తి మేజర్ న్యూస్:** శ్రీ సత్య సాయి జిల్లాలో ఆధార్ లేని పౌరులు- చిన్నారులు ఉండకూడదని జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లాస్థాయి ఆధార్ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెనుగొండ సబ్ కలెక్టర్ భరత్, డిఆర్ఓ కొండయ్య, అడిషనల్ ఎస్పీ విష్ణు, రాష్ట్ర రీజినల్ ప్రాజెక్టు డైరెక్టర్ షేక్ జాయిద్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆధార్ కార్డు అప్డేట్ పై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. సచివాలయ శాఖ, విద్యాశాఖ వైద్య ఆరోగ్యశాఖ, అంగన్వాడి కేంద్రాల ఆధార్ నమోదుపై విస్తృతంగా

మిగతా 03 ▸▸

# మళ్లీ విజృంభిస్తున్న కోవిడ్

- జిల్లాలో రెండు కేసులు నమోదు
- అప్రమత్తంగా ఉండాలని అధికారుల హెచ్చరిక

కోవిడ్ మరోసారి విజృంభిస్తోంది. రెండేళ్ల క్రితం కొత్త వేరియం ట్ తో ప్రజలను ముప్పుతిప్పలు పెట్టిన కోవిడ్ మరోసారి తన పంజా విసిరి ప్రజల ప్రాణాలతో చెలగాట మాడేందుకు సిద్ధంగా ఉంది. దీనిని సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు అధికార యంత్రాంగం చర్యలు చేపట్టారు. ప్రజలు పూర్తి అప్రమత్తంగా ఉండాలని సూచనలు చేశారు.

**అనంతపురం వైద్యం,మేజర్‌న్యూస్:** తప్పనిసరిగా మాస్క్ ధరించాలని భౌతిక దూరాన్ని పాటించాలని సూచనలు చేస్తున్నారు. కోవిడ్ తన జె ఎన్ 1 వేరియంట్తో పంజా విసురుతుంది. గతంలో మాదిరిగానే ఇప్పుడు కూడా కోవిడ్ బారిన పడే అవకాశం ఉన్నందున ప్రజలు పూర్తి అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచనలు చేస్తున్నారు.

### జిల్లాలో రెండు కేసులు

జిల్లా వ్యాప్తంగా బుధవారం రెండు కేసులో నమోదయ్యాయని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు స్పష్టం చేశారు. జిల్లాలోని కళ్యాణదుర్గంకు చెందిన 64 ఏళ్ల వయస్సు కలిగిన వృద్ధురాలు పాజిటివ్‌గా నమోదు కాగా, అనంతపురం నగరంలోని లక్ష్మీ నగర్ కు చెందిన 55 ఏళ్లు గల వ్యక్తి పాజిటివ్ కేసుగా నమోదయాలని అధికారులు లెక్కలు వెల్లడించారు.



మిగతా 02 ▸▸

# న్యాయవాదిపై కార్పొరేటర్ దూకుడు

- కాలువ నిర్మాణ పనుల్లో లోపాలు చూపినందుకు దుర్భాషలాడిన కార్పొరేటర్
- మున్సిపల్ ఆర్డికి ఫిర్యాదు ప్రయోజనం శూన్యం
- జిల్లా ఎస్పీకి ఫిర్యాదుతో చర్యలకు సిఫార్సు

**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** అనంతనగరంలోని జీసస్ నగర్ రెండో క్రాస్‌లో ఇష్టారాజ్యంగా ఏర్పాటు చేస్తున్న కాలువనిర్మాణ పనులపై కార్పొరేటర్‌ను ప్రశ్నించినందుకు న్యాయవాది ఆర్‌వి కృష్ణపై కార్పొరేటర్ దురుసుగా



మిగతా 04 ▸▸



# బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ

## - టైలర్స్ కాలనీలో పర్యటించిన జేసీ అస్మిత్ రెడ్డి

**తాడిపత్రి మేజర్ న్యూస్:** తాడపత్రి పట్టణంలోని టైలర్స్ కాలనీలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ జెసి అస్మిత్ రెడ్డి బుధవారం పర్యటించారు. బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీలో భాగంగా వార్డులో కౌన్సిలర్లు, జనసేన నాయకులతో కలిసి పర్యటిస్తూ తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ వైస్ చైర్మన్ సరస్వతి, రహీం, కౌన్సిలర్లు విజయ్ కుమార్, కొత్తపల్లి మల్లికార్జున, హుస్సేన్, తలారి అరుణ, రమాదేవి, తస్లీమా తాజ్, రేష్మ పర్వీన్, లక్ష్మీదేవి మరియు జనసేన నాయకులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తప్పులు లేకుండా విద్యార్థుల వివరాలు నమోదు చేయాలి

### డిప్యూటీ డిఇఒ శ్రీనివాసరావు



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: విద్యార్థుల వివరాల నమోదు రిజిస్టర్ లను తప్పులు లేకుండా నమోదు చేయాలని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలకు డిప్యూటీ డిఇఓ శ్రీనివాస రావు సూచించారు. బుధవారం ఆయన కోర్టు రోడ్డులోని శ్రీ చైతన్య పాఠశాల, మల్లేశ్వరి రోడ్ లోని శ్రీ చైతన్య టాలెంట్ పాఠశాలలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించారు. అడ్మిషన్ రిజిస్టర్లు సరిగా నిర్వహించాలని, టీసీలలో అక్షర దోషాల వల్ల విద్యార్థులు భవిష్యత్తులో ఇబ్బంది పడాల్సి వస్తోందన్నారు. క్వాలిఫై స్టాఫ్ పెట్టుకొని రికార్డులను సక్రమంగా మెయింటైన్ చేయాలని, ముఖ్యంగా ఎస్ ఎస్ సి ఆఫీస్ కాఫీ పక్కాగా నిర్వహించాలని తెలిపారు. ఆయన వెంట విద్యాశాఖ సిబ్బంది ఉన్నారు.

## కాపు జేఏసీ రాష్ట్ర కన్వీనర్‌గా బత్తిని ఫణి మాధవ్



**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా కు చెందిన బత్తిని ఫణి మాధవ్ ను నియమించినట్లు బుధవారం జేఏసీ చైర్మన్ అమ్మ శ్రీనివాస్ నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఫణి మాధవ్ మాట్లాడుతూ చైర్మన్ చేతుల మీదుగా నియామక పత్రం అందుకోవడం సంతోషం గా ఉందని తెలిపారు. కాపులా ఐక్యత, రాజ్యాధికార ఆశయ సాధన కోసం చైర్మన్ శ్రీనివాస్ నాయుడు అడుగు జాడల్లో నడుస్తానని తెలిపారు. అనంతపురం జిల్లా కాపుల అందరిని ఒక తాటి మీదా కు తేవడానికి కృషి చేస్తానని, రానున్న సార్వత్రిక ఎన్నికల్లో దామాషా పద్ధతిలో కావు సామాజిక వర్గం కె ఎమ్మెల్యే మరియు ఎంపీ సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. రాజకీయ పార్టీల మీద ఒత్తిడి తేవడానికి కృషి చేస్తానని తెలిపారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో కాపు సామాజిక వర్గం చాలా క్రియాశీలకంగా మారనున్నాయని ఈ అవకాశాన్ని కాపు సోదరులందరూ వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. పదవి చేపట్టినందుకు పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## చైల్డ్ ఫండ్ ఇండియా వర్కర్ స్కీం ఆధ్వర్యంలో స్టిగ్మా రిడక్షన్ ప్రోగ్రామ్, పౌష్టికాహారం పంపిణీ



**చిలమత్తూరు, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రాజెక్ట్ డైరెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ డిఎపిసియు వారి ఆదేశాల మేరకు చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ వారు చిలమత్తూరు హాస్పిటల్ నందు స్టిగ్మా రిడక్షన్ ప్రోగ్రామ్ మరియు పౌస్టికాహార పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. సమావేశానికి విచ్చేసిన డీ పీ ఎం వెంకట రత్నం మాట్లాడుతూ హెచ్.ఐ.వి.తో జీవిస్తున్న వారిని చిన్న చూపు, వివక్షతకు గురి చేయకూడదని వారిని ప్రేమతో ఆదరించాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన మెడికల్ ఆఫీసర్ డా నికిలేష్ మాట్లాడుతూ విధిగా మందులు మింగడం తో పాటు తగిన పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా జీవన ప్రమాణాలను మెరుగు పరుచుకోవచ్చని తెలిపారు. డీ.అర్.పి రమేష్ యాదవ్ మాట్లాడుతూ వివిధ డోనార్స్ వారి సహాయంతో 40మంది హెచ్.ఐ.వి తో జీవిస్తున్న వారికి పౌష్టికాహారాన్ని పంపిణీ చేస్తున్నామని తెలిపారు. సీ.హెచ్.ఓ జయచంద్ర కుమార్ దుప్పట్లు మరియు చీరలు పంపిణీ చేశారు. అలాగే బెంగళూరు నుండి మౌనిక మరియు అనిల్ కుమార్ 100 మందికి బోజనాలు పెట్టించారు. పౌష్టికాహారాన్ని డొనేట్ చేసిన వారు మెడికల్ ఆఫీసర్ హర్ష మిత్ర, చిరంజీవి, ఎల్‌టీ ప్రసాద్, చౌడప్ప, నగేష్, నరేష్, ఎం.పీ.టి.సి హరీష్, డిపీఎం వెంకట రత్నం, ఎంఅండ్ఈ ఆఫీసర్ మురళి, ప్రాజెక్ట్ ఆఫీసర్ ఈ.వి. రమణ, చైల్డ్ ఫండ్ ఇండియా జిల్లా రిసోర్స్ పర్సన్ రమేష్ యాదవ్, ఎం.పీ.హెచ్.ఓ లాలే నాయక్, పి.హెచ్.న్ లీలావతి, ఎం.పీ.హెచ్.ఎస్ అనురాధ, జోనల్ సూపర్వైజర్ వెంకట్, లింక్ వర్కర్స్, విహాన్, వై.ఆర్.జీ సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల నిరసనకు ఆవాజ్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఇంటి కాలిపై నిలబడి మద్దతు

### ఎమ్మెల్యే ఇంటికి వెళ్లే దారిలో అంగన్వాడీల నిరసన



**గుంతకల్లు, అర్బన్, మేజర్ న్యూస్ :** గత 16 రోజుల నుండి అంగన్వాడీ టీచర్స్ మరియు మున్సిపాలిటీ కాంట్రాక్ట్ పారిశుద్ధ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని చేస్తున్న సమ్మెకు బుధవారం గుంతకల్లు ఆవాజ్ పట్టణ కమిటీ వారు ఒంటి కాలపై నిలబడి నిరసన తెలుపుతూ మద్దతునిచ్చారు. ఈ సందర్భంగా ఆవాజ్ జిల్లా నాయకులు ఎస్ కే యం భాష పట్టణ అధ్యక్షులు కార్యదర్శులు షేక్ అబ్దుల్లా, షాషావలి మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు జగన్మోహన్ రెడ్డి వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అంగనవాడి వారి జీతాలు తెలంగాణ రాష్ట్రంలో ఇస్తున్న జీతం కన్నా వెయ్యి రూపాయలు ఎక్కువ ఇస్తాము. అంగన్వాడి టీచర్స్ ను ప్రభుత్వ ఉద్యోగులుగా ప్రకటిస్తాము అన్నారు. మరి ఇప్పటికీ ఈ మాట చెప్పి నాలుగు సంవత్సరాల తొమ్మిది నెలలు అయింది, ఇంతవరకు అంగన్వాడి కార్మికుల సమస్యలు పరిష్కారం కాలేదు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి టీచర్స్ మరియు హెల్పర్స్ జీతాలు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం నెలకు రూ. 26వేలు జీతాలు అమలు చేయాలి, వారికి రిటైర్డ్ బెనిఫిట్ స్కీమ్ వర్తింపచేయాలి, గ్రాడ్యుటి ఇవ్వాలి, సంక్షేమ పథకాలు వర్తింప చేయాలి, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి, అలాగే మున్సిపల్ పారిశుద్ధ కార్మికులు వారి సమస్యలు పరిష్కరించాలి, మున్సిపల్ పరిశుద్ధ కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని ఈ సందర్భంగా అన్నారు లేనిపక్షంలో ఆవాజ్ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడి మరియు మున్సిపాలిటీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ పట్టణ నాయకులు మస్తాన్, షబ్బీర్, ఖాదర్ బాషా, షౌకత్, హసేన్, మహమ్మద్, వసీమక్రం, సత్తార్, ఫక్రు, సిద్ధప్ప. తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రాములు వారి అక్షింతల ఊరేగింపులో పాల్గొన్న డా పత్తి హిమబిందు



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణంలో బుధవారం శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయం నుంచి శ్రీ రాములు వారి దివ్య అక్షింతలును ఊరేగింపుగా తీసుకెళ్లే కార్యక్రమంలో అనంతపురం పార్లమెంట్ టీడీపీ డాక్టర్స్ సెల్ అధ్యక్షురాలు డాక్టర్ పత్తి హిమబిందు పాల్గొన్నారు.

## మళ్లీ విజృంభిస్తున్న కోవిడ్

మొదటి పేజీ తరువాయి

దీంతో ఆయా ప్రాంతాలలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మొదటి రెండవ విడత కోవిడ్ పెద్ద ఎత్తున ప్రభావం చూపిన నేపథ్యంలో మరోసారి అదేవిధంగా కోవిడ్ తన పంజాతో ప్రజల ప్రాణాలను చెలగాటమాడుతున్న లేక మూడవ విడత లాగా కేవలం లక్షణాలతోనే విరమించుకుంటుందా అనేది వేచి చూడాల్సిన పరిస్థితి. అయితే దీనికి సంబంధించి అధికారులు మాత్రం ప్రజల అప్రమత్తతే ప్రధాన లక్ష్యంగా ఉండాలని సూచించుతున్నారు.

## కర్ణాటక మద్యం తరలిస్తున్న వ్యక్తి అరెస్టు...

### 9ప్యాకెట్ల కర్ణాటక మద్యం స్వాధీనం



**చిలమత్తూరు, మేజర్ న్యూస్ :** చిలమత్తూరు పరిధిలోని కోడి కొండ చెక్ పోస్ట్ నందు గోరంట్ల మండలం పుట్టగుండ్లపల్లి గ్రామానికి చెందిన వి నాగార్జున అను వ్యక్తి అక్రమంగా కర్ణాటక మద్యం తరలిస్తూ ఉండగా, అతని వద్ద నుండి 90 ప్యాకెట్స్ కర్ణాటక మద్యము మరియు ఒక మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసి రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించడం జరిగిందని ఎస్పై తెలిపారు.

## అంగన్వాడీల సమ్మెకు మద్దతుగా కాంగ్రెస్ పార్టీ నాయకులు



**తాడిపత్రి మేయర్ న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న అంగన్వాడీ ఉద్యోగుల సమ్మె బుధవారంతో 16వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా తాడపత్రి పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయం ఎదురుగా అంగన్వాడీ ఉద్యోగులు సమ్మె నిర్వహించారు. ఈ సమ్మెకు కాంగ్రెస్ నాయకులు బుధవారం మద్దతు పలికారు. ఈ సందర్భంగా జిల్లా మైనార్టీ అధ్యక్షులు మెహత్తర్ ఫైజులా మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో అంగన్వాడీ ఉద్యోగులకు ఇచ్చిన హామీలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో సమన్వయ కమిటీ సభ్యులు నజీర్ అహ్మద్, నాగిరెడ్డి, మనియార్ గౌస్ పీర్, నరసింహారెడ్డి, నాగరాజు, మాబు తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు ప్రభుత్వానికి పట్టవా ?



### - కలెక్టరేట్ ఎదుట మానవహారం, ఒంటికాలుపై నిలబడి నిరసన

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** తమ సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యంపై సమగ్ర శిక్ష ఉద్యోగులు బుధవారం ఎనిమిదవ రోజు అనంత కలెక్టరేట్ ఎదుట సమ్మె కొనసాగించారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మానవహారం నిర్వహించి ఒంటి కాలు పై నిలబడి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల ఉమ్మడి జిల్లా జేఏసీ అధ్యక్షులు విజయ్ మాట్లాడుతూ ఎనిమిది రోజులుగా రోడ్లపై వచ్చి సమగ్ర శిక్ష ఉద్యోగులు ఆందోళన చేస్తున్న ప్రభుత్వం కనీసం ప్రకటన కానీ, చర్చలు కానీ జరపకపోవడం ప్రభుత్వ వైఖరిని తెలియజేస్తుందన్నారు. ఎన్నికల ముందు సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి నాలుగు నాలుగు సంవత్సరాలుగా వచ్చిన ఒక్క ఉద్యోగిని రెగ్యులర్ చేయలేదని మండిపడ్డారు. కనీస వేతనం అమలు చేయడం లేదని ధ్వజమెత్తారు. 8వ రోజు జిల్లా వ్యాప్తంగా కె జిబివీ ఉద్యోగులు, ఎం అర్పి సిబ్బంది ఎంఈఓ కార్యాలయాలు మూసివేసి సమ్మెలో పాల్గొన్నారు. సమ్మెకు ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్ మద్దతు తెలిపారు. ఈ కార్ర్యమములో సి అర్ పి నాయకులు వెంకట రాముడు, బ్రమ్మ, డేటా ఎంట్రీ ఆపరేటర్ ఆపరేటర్లు శీరీష్, ఓబులేసు, దాదా,మండల్ లెవెల్ అకౌంటెంట్లు నాగరాజు,మంజరి, ఎంఐఎస్ కోఆర్డినేటర్‌లు సునీత,చందన, మెసెంజర్ లు రాజశేఖర్ ,అంజనేయులు, డిపివో సిబ్బంది మన్సూర్ మణి, లావణ్య ,సైట్ ఇంజినీర్స్,మంజునాద్, సాయి నీలెస్, కెజిబివి సిబ్బంది అరుణ,సునీత, నాగరత్న,పిటిఐలు బాబు,నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కార్యాలయం ముట్టడికి వెళ్తున్న కార్యకర్తలను అడ్డుకున్న పోలీసులు

### డిమాండ్లు పరిష్కరించే వరకు ఉద్యమం చేస్తాం



**కదిరి టౌన్, మేజర్ న్యూస్ :** అంగన్వాడి కార్యక ర్తలు గత 16 రోజు లుగా సమ్మెలో ఉండగా బుధవారం రాష్ట్ర నాయకుల పిపి మేరకు ఎమ్మెల్యేల కార్యాలయం ముట్టడిలో భాగంగా సిఐటియు నాయకులు అంగన్వాడి యూనియన్ ఎమ్మెల్యే కార్యాలయాన్ని ముట్టడికి ఉండగా వెళ్తుండగా పట్టణ సీఐ నారాయణరెడ్డి, పోలీసులు అడ్డుకు న్నారు. దీనితో నాయ కులు, అంగన్వాడి కార్యకర్తలు జాతీయ రహదారిపై బైఠా యించి నిరసన వ్యక్తం చేశారు. అంగన్వాడీ కార్యకర్తల డిమాండ్లను ప్రభుత్వం పై స్పందించ కపోవడం , ప్రభుత్వం చర్చల పేరుతో కాల యాపన చేస్తోందని మండిపడ్డారు. జిల్లా కార్యదర్శి జివిఎల్ నరసింహులు, సంగం జిల్లా నాయకులు బడా సుబ్బిరెడ్డి లు మాట్లా డుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తుందని, గత 16 రోజులుగా సమ్మె చేస్తున్న పట్టించు కోవ డం లేదన్నారు. గత 16 రోజులుగా కార్య కర్తలు సమ్మె చేస్తు న్నారని, ప్రధాన డిమాండ్ లైన వేత నాలు పెంచాలని, గ్రాడ్యుటీ చెల్లించాలని, ఉన్న యాప్ లన్ని రద్దు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చర్చల పేరు తో నాలుగు పిలిచి డిమాండ్లు పరిష్కరిం చకుండా కాలయాపన చేస్తోందని విమర్శిం చారు. చర్చలలో ఎక్కడా కూడా వేతనాలు పెంచుతా మని హామీ ఇవ్వలేదని అందుకే నేడు ఎమ్మెల్యే ముట్టడి కార్యక్రమాన్ని చేపటినట్లు తెలిపారు. తమకు ఎమ్మెల్యేలు ఇళ్లను ముట్టడించడం తమ కార్యక్రమం కాద ని తమ ఆవేదనను ప్రభుత్వం అర్థం చేసు కోవాలని పేర్కొన్నారు. ప్రభుత్వానికి ఇప్పటి కైనా మేము స్పష్టంగా చెబుతున్నామని ఇప్పటికైనా అంగ న్వాడీ కార్యకర్తల వేత నాలు పెంచాలని లేని పక్షంలో ఉద్యమా న్ని మరింత ఉధృతం చేస్తామన్నారు. కార్య క్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్ప ర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు మా బున్నీసా, లక్ష్మీదేవి, సుజాత ,శారద, సుశీల, చంద్రకళ, రామలక్ష్మమ్మ ఈశ్వరమ్మ , సిఐటియు నాయకులు జగన్మోహన్, రామ్మో హన్,అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లాలో ఆధార్ లేని పౌరులు, చిన్నారులు ఉండకూడదు

మొదటి పేజీ తరువాయి

అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు.ఐదు నుంచి ఏడేళ్ల వరకు, 15 ఏళ్ల నుంచి 17 ఏళ్ల పిల్లలు వివరాలు నమోదు చేసుకోవచ్చున్నారు. గ్రామ సచివాలయ వార్డ్ సచివాలయ పరిధిలో ఆధార్ క్యాంపులు నిర్వహించాలని పేర్కొన్నారు. ఆధార్ కార్డు నమోద నవీనకరణ సమాచారాన్ని 1947 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా తెలుసుకోవచ్చునని తెలిపారు. కొత్తగా ఆధార్ నమోదు, బయోమెట్రిక్, ఫోన్ నెంబర్, అడ్రస్ మార్పులు, అప్డేట్ చిరునామా పేరు, మెయిల్ అడ్రస్సులు మార్పులను గ్రామ సచివాలయాల్లో వార్డు సచివాలయంలో ఆధార్ సెంటర్ నందు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఆధార్ కార్డు ద్వారా రాష్ట్ర ప్రభుత్వం 26 సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ ఫలాలు అందజేస్తూ ఉన్నదని తెలిపారు. జిల్లాలో ఇంకా కొంతమంది ఆధార్ అప్డేట్ చేసుకోవాలన్నారు.0-5 ఏళ్ల పిల్లలు కొరకు ప్రత్యేక క్యాంపులు, మరియు దివ్యాంగులకు ప్రత్యేక క్యాంపులు నిర్వహించడం జరుగుతుందని అందుకు ఐసీడీసీ శాఖ, వైద్యశాఖ, జిల్లా వయోవృద్ధులు మరియు వికలాంగుల శాఖల సమన్యముతో కార్యక్రమాలు చేపట్టాలని, అందుకు సమగ్ర ప్రణాళికలు చేపట్టాలని అధికారులు ఆదేశించారు. పవర్ ప్రజెంటేషన్ కార్యక్రమాన్ని తిలకించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు పుట్టపర్తి భాగ్యరేఖ, కదిరి వంశీకృష్ణ, ధర్మవరం సురేష్ రెడ్డి, డీఈవో మీనాక్షి, డిఎం అండ్ హెచ్ ఓ ఎస్వీ కృష్ణారెడ్డి, ఐ సి డి ఎస్ పి డి లలిత కుమారి, గ్రామ వార్డు సచివాలయాల నోడల్ అధికారి శివారెడ్డి, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందించిన చెన్నకేశవరెడ్డి

**అనంతపురం, మేజర్ న్యూస్ :** గుంతకల్లు నియోజకవర్గం పామిడి పట్టణానికి చెందిన బెస్తవీధిలో ఉన్నటువంటి రామాంజనేయులు ఎద్దులపల్లి హై స్కూల్ సమీపంలో కాలవలో పడి మరణించిన సంగతి తెలిసినదే. విషయం తెలుసుకున్న ప్రజా నాయకుడు, కత్రిమల చెన్నకేశ వరెడ్డి, ఎమ్మెల్యే వెంకట్రామిరెడ్డి ఆదేశాల మేరకు పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. చెన్నకేశవరెడ్డి మాట్లాడుతూ రామాంజనేయులు అతి చిన్న వయసు లోనే చనిపోవడం చాలా బాధాకరమైన విషయం ఎవరు అదేదో పడకండి మీకు అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## లెప్రసీ కేసులపై సర్వే నిర్వహించండి

**పరిగి, మేజర్ న్యూస్ :** జిల్లా అధికారుల ఆదేశాల మేరకు 27-12-2023 నుండి 12-01-2024 వరకు పిహెచ్‌సి పరిధిలో ఎల్‌సిడిసి (నెప్రసీ కేస్ డిటెక్షన్ క్యాంపెన్) నిర్వహించవలసి వున్నందున స్థానిక వైద్యధికారులు డా స్వరూప రెడ్డి మరియి డాక్టర్ సురేష్ కుమార్ ల ఆధ్వర్యంలో ఆరోగ్య మరియు ఆశ కార్యకర్తలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. కార్యక్రమంలో క్రింది సూచనలు చేయడమైనది. ఆశ ప్రతి రోజు ఆమె పరిధిలో 25 నుండి 30 గృహములను ఉదయము 7:00గ. నుండి 9:00గ. వరకు సందర్శించాలని, గృహ యజమాని పేరు గృహములో ఎంత మంది వున్నారు అన్న సమాచారం సంబదించిన ఫారం లో పూర్తి చేయాలన్నారు. గృహములో వున్న మహిళలను ఆశ, మగవారిని ఆశ ఎంచుకున్న మగ వాలంటీర్, శరీరము పై స్పర్శ లేని మచ్చలను పరిక్షించాలని, పరీక్షలో ఎవరికైనా తెల్లని, రాగిరంగులో స్పర్శ లేని మచ్చలు, చవులపై బుడిపలు, కాళ్లలో మరియు చేతులలో నొప్పి లేని పుండ్లు వున్నా వారి చిరునామా ను మీ యొక్క ఎఎన్‌ఎం, డబ్ల్యుహెచ్‌ఎస్, జిహెచ్‌ఎస్‌లకు తెలియజేయాలన్నారు. ప్రతి ఆశ విధిగా రోజుకు కనీసము 2 అనుమానిత కేసులను గుర్తించాలని, వారి పూర్తి వివరాలు మరియు రోజువారీ రిపోర్ట్‌ను ఎఎన్‌ఎం, డబ్ల్యుహెచ్‌ఎస్, జిహెచ్‌ఎస్‌లకు 10:00గ.లలోపు ఇవ్వాలన్నారు. ఎఎన్‌ఎం, డబ్యుహెచ్‌ఎస్, జిహెచ్‌ఎస్ ప్రతి రోజు ఆశ పర్యవేక్షణలో భాగంగా ఆశ సందర్శించిన గృహములలో 10శాతము గృహములు సందర్శించాలన్నారు. ఆశ యొక్క సర్వే ని పర్యవేక్షణ చేయాలని, ఆశ చేసిన సిర్వె ని ఏ రోజుకు ఆరోజు ఎపి ఎఎన్‌ఎం హెల్త్‌లో ఎంటర్ చేయాలని, ఎఎన్‌ఎం, డబ్ల్యుహెచ్ జిహెచ్‌ఎస్ ప్రతి రోజు తన ఆశ ఇచ్చిన సర్వే రిపోర్ట్ ను ఏకీకరణ చేసి ఏకీకరణ రిపోర్టను మరియు అనుమానిత కేసులా రిపోర్టను ఎన్‌ఎల్‌ఇపి నోడల్ పర్సన్ (సూపర్‌వైజర్) కు 12:00 గ. కు అంద చేయాలన్నారు. ఎఎన్‌ఎం, డబ్ల్యుహెచ్, జిఎస్‌ఎచ్‌ఎస్ ప్రతి రోజు ఆశ కను గొనిన అనుమానిత కేసులకు రెఫరల్ ఫారం ఇచ్చి మీ వైద్యధికారి వద్దకు కేసు నిర్ధారణకు పంపించాలని, ఎన్‌ఎల్‌ఇపి నోడల్ పర్సన్ ప్రతి రోజు ఎఎన్‌ఎం, డబ్ల్యుహెచ్‌ఎస్, జిహెచ్‌ఎస్, ఇచ్చిన సర్వే రిపోర్ట్లు ఏకీకరణ చేసి మీ వద్ద ఒక ప్రతిని ఉంచుకొని, ఇంకొక ప్రతిని జిల్లా ఆఫీస్ వారు పిహెచ్‌సి మీ మెయిల్ ఐడి కి పంపిన గూగుల్ షీట్ నందు రోజువారీ నింపాలన్నారు. ఎన్‌ఎల్‌ఇపి నోడల్ పర్సన్ ప్రతి రోజు ఎపి ఎంఓ హెల్త్ ఎపిపి ను చెక్ చేసుకోవానలి, ఎపిపిలో వచ్చిన అనుమానిత కేసులను పిహెచ్‌సికి పిలిపించి, వైద్యధికారికి చూపించి కేసుని నిర్ధారణ చేయాలి. లెప్రసి కేసు అయిన కేసు కార్డు రాసి ట్రీట్మెంట్ ఇవ్వాలి యాప్‌లో క్లియర్ చేయాలన్నారు. కేసు కాకుంటే నాట్ ఏ కేస్ అని అప్ లో క్లియర్ చేయాలన్నారు. కార్యక్రమం లో పర్యవేక్షకులు పాల్గొన్నారు.



# జేపసి ఆధ్వర్యంలో పలు సమస్యలపై భారీ ర్యాలీ




**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** మున్సిపల్ పబ్లిక్ హెల్త్ అండ్ ఇంజనీరింగ్ సెక్షన్ (జేఏసీ) ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం నుండి భగత్ సింగ్ విగ్రహం వరకు ర్యాలీగా వెల్లి ఈ కార్యక్రమానికి మున్సిపల్ శాఖ కార్యదర్శి మున్సిపాల్ ట్రేడ్ యూనియన్ కార్యదర్శి జె నరసయ్య అధ్యక్షతన ముఖ్య ఏఐటియుసి అధ్యక్షులు వీరభద్ర స్వామి, ఏఐటీయూసీ మండల అధ్యక్ష, కార్యదర్శులు తలారి సురేష్, ఈశ్వరయ్య వార్లు సంఘం అధ్యక్షులు కొండయ్య, ఇంజనీరింగ్ సెక్షన్ నాయకులు మస్తాన్వలి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రజల మలమూత్రాలు శుభ్రపరిచి రోడ్లను, కాలువలను మరియు పట్టణ ని శుభ్రంగా ఉంచి, కరోనా కాలంలో కూడా తమ ప్రాణాలను లెక్కచేయకుండా వారి కుటుంబ సభ్యుల గురించి ఆలోచన చేయకుండా, ప్రజల ఆరోగ్యమే ప్రధాన లక్ష్యంతో పని చేశారు. వారే దేవుళ్ళుగా భావించి పీఎం, సీఎంలు కాళ్లు కడిగి నెత్తిన చల్లుతున్నారు. అలాంటి పారిశుద్ధ కార్మికులు నేడు అలో వలక్ష్మణ అంటూ రోడ్లు ఎక్కారు వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని జేఏసీగా డిమాండ్ చేస్తున్నాం. 30వ తేదిన జెఏసి మరియు మునిసిపల్ శాఖ మంత్రితో జరగబోవు జాయింట్ చర్చ లు జరుపుతున్నారు. ఆ చర్చల్లో నైనా శాఖ మం త్రులు కార్మికుల యోగ క్షేమాలు చూడాలని కోరుతున్నామన్నారు. మున్సిపల్ పర్మిట్ అండ్ కాంట్రాక్ట్ పబ్లిక్ నాన్ పబ్లిక్ క్లాప్ ఆటో డ్రైవర్స్ ల 21 డిమాండ్లను పరిష్కరించాలని జెఏసిగా డిమాండ్ చేస్తున్నామన్నారు. సమాన పనికి సమాన వేతనం లేక కేంద్రం ఆదేశించినట్లు కనీస వేతనం 26,000 రిటైర్డ్ కాలానికి బెనిఫిట్స్ ప్రభుత్వ ఉద్యోగులకి ఇస్తున్నటువంటి అని అఫ్కాస్ వర్కర్స్‌కు ఇవ్వాలని, సీనియార్టీ లేకుండా పారిశుద్ధ ఇంజనీరింగ్ విభాగాల్లో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలి. క్లాప్ ఆటోలకు 18500 జీతాలు నెలసరి జీతాలు ఇవ్వాలని, మొదలగు సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. లేని పక్షాన ఏఐటీయూసీ ,వైయస్సార్ టి యు ,టి ఎన్ టి యు సి మొదలగు సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరిక చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్ నాయకులు చిన్న, నాగరాజు, శ్రీనివాసులు, రవికుమార్, సీనా, లక్ష్మన్న, రామాంజనమ్మ, లీలావతి, రామాంజి నమ్మ, రమేష్, పెద్ద పెంచాలయ్య, వరలక్ష్మి, మొదలగు నాయకులు మున్సిపల్ కార్మికులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు చేపట్టిన దీక్షలకు మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి వీరభద్ర స్వామి, టిడిపి నియోజకవర్గ యువజన నాయకులు పవన్ గౌడ్, టిడిపి నాయకులు ఆమ్లెట్ మస్తాన్, రామాంజనేయులు, తలారి మస్తానప్ప, గుమ్మనూరు వెంకటేశు, కాజా, ఏఐ టుయు సి మండల అధ్యక్ష కార్యదర్శులు సురేష్, ఈశ్వరయ్య, మున్సిపల్ పారిశుద్ధ ఇంజనీరింగ్ విభాగ నాయకులు మస్తాన్ వలి, నాయకులు నరసయ్య, కొండయ్య మొదలగువారు సిఐటియు దీక్షలకు సంఘీభావం తెలపడం జరిగింది.

## బెలుగుప్ప ప్రభుత్వ వైద్యశాలలో జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమం

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప ప్రభుత్వ వైద్యశాలలో బుధవారం జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం డాక్టర్ కార్తీక్ రెడ్డి, డాక్టర్ ప్రియాంక, సూపర్వైజర్ వెంకటరమణ ఆధ్వర్యంలో ఏఎన్ఎం లకు ఆశా వర్కర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ నెల 27 నుండి జనవరి 12 వరకు కుష్టు వ్యాధులను గుర్తించే ఇంటింటి కార్యక్రమం నిర్వహించబడునని ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు, వాలంటరీలు ఉంటారని, ఈ కార్యక్రమానికి ఎల్సిడిసి సర్వేలో ఏఎన్ఎంలు సూపర్వైజర్ గా ఉంటారని ఇంటింటి సర్వే ప్రతి టీం 25నుండి30 ఇళ్లను రూరల్ ఏరియాలో, 30నుండి40 ఇళ్లను అర్బన్ ఏరియాలో, సర్వే చేయాలని సర్వేలో ఆడవారిని ఆశా వర్కర్లు వివరాలను అడిగి తెలుసుకోవాలని, అలాగే పురుషులను మగ వాలంటీర్ వారిని విషయాలు అడిగి తెలుసుకోవాలని, సర్వే చేసిన ప్రతి ఇంటిని మార్క్ చేయాలని ప్రతి టీం ఎక్కువగా కుష్టు అనుమానిత కేసులు గుర్తించాలని ఎవరైతే కుష్టు అనుమానిత కేసులు గుర్తించలేకపోతే వారిపై మెమో జారీ చేయబడినని, గుర్తించిన కుష్టు అనుమానిత కేసులను ఏఎన్ఎమ్స్ మెడికల్ ఆఫీసర్ ద్వారా పరీక్షలు చేయాలని, మెడికల్ ఆఫీసర్ డిపిఎమ్ఓ కన్ఫర్మ్ చేసిన తర్వాత న్యూ లెప్రసీ కేసులను ఎం డి టి చికిత్స ప్రారంభించాలని, ప్రతి ఏఎన్ఎం తనకున్న ఏరియాను 15 రోజుల్లో పూర్తి చేయాలని, సెంట్రల్ గవర్నమెంట్ నుండి మరియు స్టేట్ గవర్నమెంట్ నుండి రెండు టీం లు తనిఖీకి వస్తాయని కాబట్టి ఇంటింటి సర్వే పక్కాగా చేయాలన్నారు. వ్యాధి లక్షణాలను చర్మంపై స్పర్శ లేని మచ్చలు మందమైనా మెరిసే జిడ్డుగల చర్మం చెవుల పైన వీపులపైన ఎదపైన నొప్పిలేని బుడపలు కను బొమ్మలు మరియు కనురెప్పల వెంట్రుకలు రాలిపోవడం ముక్కుదిబ్బడ ముక్కలో నుండి రక్తం కారడం కాళ్ళు చేతులు లేక జోములు కలిగి ఉండటం అరిచేతుల అరికాళ్ళలో స్పర్శలు కోల్పోవడం చల్లని లేదా వేడి వస్తువులను గుర్తించకపోవడం చేతుల నుండి వస్తువులు జారిపోవడం కాళ్లకు చెప్పులు జారిపోవడం తెలియకుండానే చేతులు కాళ్ల బొబ్బలు రావటం చేతివేళ్లు కాలి వేళ్ళు వంకరగా తిరిగి అంగవైకల్యం రావడం పై లక్షణాలున్న వారు కచ్చితంగా ఇంటికి సర్వే వచ్చినపుడు వారితో చూపించుకోవాలని డాక్టర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు, ఎఎన్ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.



### గుండ్లపల్లి వద్ద జాతీయ రహదారిపై ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న బొలెరో... ఒకరికి తీవ్ర గాయాలు

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గుండ్లపల్లి జాతీయ రహదారిపై ద్విచక్ర వాహనాన్ని బొలెరో ఢీకొనడంతో వ్యక్తి తీవ్రంగా గాయపడిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు కెంచనపల్లి గ్రామానికి చెందిన హనుమంతు గుండ్లపల్లికి ద్విచక్ర వాహనంపై పోతున్న సమయంలో బొలెరో వాహనం వెనుక నుండి ఢీకొనడంతో అపస్మారక స్థితిలోకి వెళ్లాడని, గాయపడిన వ్యక్తిని కళ్యాణ దుర్గం తరలించగా మెరుగైన వైద్య చికిత్స కోసం అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శివ తెలిపారు.



## ఘనంగా అయ్యప్ప స్వామి గ్రామోత్సవం

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** నగరంలోని అశోక్ నగర్ హరిహర దేవాలయంలో హరిహరపుత్ర అయ్యప్ప అన్నదాన సమితి ఆధ్వర్యంలో బుధవారం సాయంకాలం 5 గంటలకు అయ్యప్ప స్వామి గ్రామోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కన్యకలు మహిళలచే జ్యోతుల ఊరేగింపు గా జరిగింది. ఈ సందర్భంగా హరిహరపుత్ర అయ్యప్ప అన్నదాన సమితి సభ్యులు రాజా రమేష్ స్వామీ,ఆకుల రాఘవేంద్ర స్వామీ మాట్లాడుతూ " శ్రీ కలియుగ ప్రత్యక్ష దైవం అయ్యప్ప విగ్రహాన్ని అందంగా అలంకరించి రథం పై ఉంచి, జ్యోతి స్వరూపుడైన అయ్యప్పను కన్యకలచే, మహిళలచే జ్యోతులతో ఊరేగింపుగా వెళుతూ , గ్రామోత్సవం హరిహర దేవాలయం నుండి ప్రారంభమై, అశోక్ నగర్ బ్రిడ్జి, అంబేద్కర్ భవన్ మీదుగా విద్యుత్ నగర్ సర్కిల్ నుండి తిరిగి హరిహర దేవాలయం వద్ద ముగిసిందని తెలిపారు. మండల పూజ పడిపూజ అనంతరం అయ్యప్ప స్వామి మాలధారణలతో పాటు అన్ని మాలాధార స్వామికి ఏర్పాటుచేసిన బిక్షా కార్యక్రమంలో అయప్పలు, మాలధారణ స్వాములు, భక్తాదులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాజ రమేశ్, ఆకుల రాఘవేంద్ర స్వామీ వెంకటేష్ గురు స్వామి, సాయి నారాయణ స్వామీ, కేశవ స్వామి,నాగేంద్ర స్వామీ,ఆదిరెడ్డి స్వామీ, లక్ష్మీనారాయణ ,మణికంత కటమయ్య స్వామీ తదితరులు పాల్గొన్నారు.



## క్యాన్సర్‌తో బాధపడుతున్న వ్యక్తికి రూ.10వేలు ఆర్థిక సాయం చేసిన వైస్ చైర్మన్ నైరుతి రెడ్డి



గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్ : గుంతకల్లు మండలం పులిగుంటపల్లి పెద్ద తండా గడపగడప కార్యక్రమంలో భాగంగా గుంతకల్లు శాసనసభ్యులు వై వెంకటరామిరెడ్డి ఇంటింటికి వెళ్లినప్పుడు ఆ గ్రామానికి చెందిన ఎల్ అప్పనాయక్ క్యాన్సర్ వ్యాధితో బాధపడడంతో గుంటూరు సంబంధించిన డాక్టర్ తో మాట్లాడి బుధవారం వారికీ రూ. 10వేలు ఎమ్మెల్యే వైవిఆర్ ఆదేశాల మేరకు మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ నైరుతి రెడ్డి చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది. వారి మెరుగైన ఆరోగ్యం కొరకు గుంటూరు ఆసుపత్రికి వైద్యం కోసం పొమ్మని వారి కుటుంబానికి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వెంకటేష్ నాయక్, మాజీ సర్పంచ్ వెంకటేష్ నాయక్, వైయస్ సర్పంచ్ గోపాల్ నాయక్, తదితరులు పాల్గొనడం జరిగింది.

# తాడిపత్రిలో ఉద్రిక్తత

మొదటి పేజీ తరువాయి

ప్రజలకు ఉపయోగపడే అంశాలనువడం సిగ్గుచేటని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతుంటే తాడిపత్రిలో దౌర్భాగ్య పాలన కొనసాగుతోందని ఆయన ధ్వజమెత్తారు. వారికి పోలీసులు తమ మద్దతును తెలపడంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇష్ట రాజ్యాంగ వ్యవహరించడానికి తాడపత్రి వారి అబ్బా జాగీరు కాదంటూ మండిపడ్డారు. మున్సిపల్ పరిధిలో ఉన్న పోళ్లకు ఎల్ఇడి లైట్లను ఏర్పాటు చేస్తుంటే చూసి ఓర్వలేక దానిని కక్షపూరితంగా అడ్డుకోవడం దారుణమని తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఇలా ప్రజా ప్రయోజనాల కోసం ఏర్పాటు చేసే వాటిని అడ్డుకోవడం దౌర్భాగ్యం అని మండిపడ్డారు. తాను వాటిని ఏర్పాటు చేసే ఇక్కడి నుంచి వెళతానని బైఠాయించి తన నిరసనను వ్యక్తం చేశారు. అనంతరం పెద్ద ఎత్తున మోహరించిన పోలీసులు ఆయనను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారికి అవసరమనుకుంటే పెద్ద పప్పులు రోడ్డు పుట్లూరు రోడ్డులలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సుందర తాడిపత్రి నగరాన్ని తీర్చిదిద్దేందుకు తనను అన్ని విధాలుగా అడ్డుకుంటున్నారని ఇది



సమంజసం కాదని హెచ్చరించారు. ఇలాంటి వ్యవహారం చేసే వ్యక్తులు తాడపత్రిని ఏ విధంగా అభివృద్ధి చేస్తారని ప్రశ్నించారు. వారికి పోలీసులు తొత్తుగా వ్యవహరించడం సిగ్గుచేటని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. తాడపత్రి నగరంలో జరుగుతున్న అభివృద్ధిని అడ్డుకునేందుకు వ్యవహరిస్తున్న అధికార పార్టీ స్థానిక ఎమ్మెల్యే తీరును ఆయన తప్పు పట్టారు. తాను సిపి రోడ్డులో ఎల్ఈడి లైట్లు ఏర్పాటు చేసి తీరుతానని శపథం చేశారు. ఎవ్వరు అడ్డుకున్న ఎల్ఈడీ లైట్లు ఏర్పాటు చేసి తీరతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదిపై కార్పొరేటర్ దూకుడు

మొదటి పేజీ తరువాయి



ప్రవర్తించిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది.

**మరిన్ని వివరాలు పరిశీలిస్తే..**

జీసస్ నగర్ రెండో క్రాస్ లో కాలువ నిర్మాణ పనులు గత పది రోజులుగా కొనసాగుతున్నాయని, అయితే కాలువ ఆక్రమణలు తొలగించకుం డా పాతకాలువ గట్లను వదిలేసి మరింత పెద్ద కొత్త కాలువ నిర్మాణల తో రోడ్డు కుదించుకు పోతోందన్న విషయాన్ని కార్పొరేటర్‌కు తెలియ జేసినా పట్టించు కోకపోవడంతో మున్సిపల్ ఆర్.డికి సమాచారం చేరవేయడంతో ఆయన సైతం నగరపాలక అదనపు కమిషనర్‌కు చర్యలు తీసుకోవాలని ఆదేశించడంతో ఇది నచ్చని స్థానిక ఏరియా కార్పొరేటర్ అభ్యంతరం వ్యక్తం చేస్తూనే న్యాయవాది కుటుంబ సభ్యులను దూషించి, అసభ్య పదజాలంతో మాట్లాడడంపై కలత చెందిన న్యాయవాది జిల్లా ఎస్పీకి నేరుగా ఫిర్యాదు చేయడంతో తగిన చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీసులకు ఆదేశించడం జరిగిందని తెలిసింది.

## ఘన స్వాగతం పలికిన గ్రామ ప్రజలు



అనంతపురం, మేజర్ న్యూస్ : మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారంలో ఉన్న ప్రతిపక్షంలో ఉన్న నిరంతరం ప్రజల్లో ఉండాలని ఉద్దేశంతో ఈ నాలుగు సంవత్సరాల కూడా ప్రజల కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే విధంగా ఎన్నో కార్యక్రమాలు చేపట్టారు అందులో భాగంగానే బాబు షిరిడి భవిష్యత్ గ్యారంటీ అనే ప్రోగ్రామ్కి శ్రీకారం చుట్టి ప్రతి ఒక్క నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో గడపగడపకు వెళ్లి 2024లో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయితే మనం చేసే పనులకు మనమే గ్యారెంటీ అని తెలియజేయాలని ఆదేశించారు. అందులో భాగంగానే గుంతకల్లు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం అనంపల్లి ఖాదర్పేట గ్రామాలలో బాబు శృతి భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమానికి వెళ్ళినప్పుడు ఆయాయ గ్రామ ప్రజలు చిరునవ్వులతో స్వాగతం పలికారు. ఎందుకంటే ఈ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ప్రజల గురించి ఏమాత్రం పట్టించుకోకుండా సమయాన్నంతా వృధా చేసి ఇస్తానుసారంగా వ్యవహరించడం గాక రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని ఆయా గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం మాజీ శాసనసభ్యులు గుంతకల్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆర్ జితేందర్ గౌడ్ మాట్లాడుతూ మన రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందాలంటే 2024లో చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే అన్ని విధాల అభివృద్ధి చెందడమే గాక యువతకు మహిళలకు రైతులకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన మహా ఘనుడు నిరంతర శ్రామికుడు ఎల్లప్పుడూ ప్రజల కోసం ఆలోచన చేసే ఏమాత్రం తప్పు చేయకుండా మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అడుగుజాడల్లో నడుచుకుంటున్నాము. కనుక మేము కూడా ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు తెచ్చినప్పుడు ప్రజలకు కేవలం మా కుటుంబం కోసం ఉపయోగించుకోలేదు. ఇప్పుడు ఎన్నికల సమయంలో తిరుగుతూ కన్నతల్లి పార్టీ వెన్నుపోటు పొడిచేలా ఉన్నారు ఏది ఏమైనా మేము క్రమశిక్షణ గల కుటుంబం నడుచుకొని చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి చేసే వరకు సైనికుల పనిచేస్తా మాతో కూడా మీరు కలిసి రాగానే తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్లు కత్రిమల ప్రభాకర్ చౌదరి, గుమ్మలూరు వెంకటేష్, ప్రధాన కార్యదర్శులు పల్లె శ్రీనివాసులు, వడ్డే శివ, కన్వీనర్ జింకల రామకృష్ణ, వడ్డే ఆనందు, రాజేష్ నాయక్, కళాపురం మురళి మల్లేశ్వర్ రెడ్డి, రంగస్వామి యాదవ్, శ్రీనివాసులు, మస్తాన్ షఫీ, తలారి మస్తానప్ప, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




# నేడే ప్రభుత్వ పశు వైద్యశాల ప్రారంభం

### పాల్గొననున్న ఎంపీ తలారి రంగయ్య, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర రెడ్డి

బెలుగుప్ప, మేజర్ న్యూస్ : బెలుగుప్ప గ్రామంలో నూతనంగా నిర్మించిన పశు వైద్యశాలను అనంతపురం ఎంపీ తలారి రంగయ్య, ఉరవకొండ ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి, ముఖ్య అతిథులుగా పాల్గొని ఉదయం 10గంటలకు నూతన పశు వైద్యశాలను ప్రారంభిస్తారని ఈ కార్యక్రమానికి మండల పరిషత్ అధ్యక్షులు పెద్దన్న, జిల్లా పరిషత్ సభ్యులు మమత త్రోలోక్ రెడ్డి, వైఎస్ఆర్సిపి కన్వీనర్ మచ్చన్న, ఆవులన్న మరియు బెలుగుప్ప సింగల్ విండో అధ్యక్షులు, సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు, సీనియర్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు మండల రైతులు అందరూ పాల్గొనాలని అగ్రి బోర్డు చైర్మన్ శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లాపశువర్ధక శాఖ అధికారి అనంతపురం డాక్టర్ వై. సుబ్రహ్మణ్యం, ఉపసంచాలకుల పశువర్ధక శాఖ ఉరవకొండ డాక్టర్ జి. వెంకటేష్, సహాయ సంచాలకులు ప్రాంతీయ పశు వైద్యశాల కళ్యాణదుర్గం డాక్టర్ శ్రీనివాస్ గుప్తా, మరియు డాక్టర్ ఏవి రత్నకుమార్, డాక్టర్ రామచంద్ర రెడ్డి, పశు వైద్య సిబ్బంది పాల్గొంటారని స్థానిక డాక్టర్ రమేష్ తెలిపారు.



### రెండవ రోజు కొనసాగిన

# 'ఆడుదాం ఆంధ్ర'

**కుందుర్పి, మేజర్ న్యూస్ :**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఆడదాం ఆంధ్ర' కార్యక్రమం కుందుర్పి మండలంలో రెండవరోజు బుధవారం 16సచివాలయాల పరిధిలో ఘనంగా నిర్వహించినట్లు ఎంపీడీవో లక్ష్మీనరసింహ తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం రిజిస్ట్రేషన్ చేసుకున్న క్రీడాకారులు వారు ఎంపిక చేయబడిన క్రీడల్లో క్రీడా పోటీలు నిర్వహించామన్నారు. గ్రామీణ ప్రాంతాల యువకుల్లో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలితికి తీసేందుకు ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున యువత సద్వినియోగం చేసుకుంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు ఓబుళపతి, తిప్పేస్వామి, ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు, సచివాలయ ఉద్యోగులు, క్రీడాకారులు ఆయా గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## ఎస్టీయు వజ్రోత్సవ వేడుకల పోస్టర్లను ఆవిష్కరించిన డిఈవో

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :**

కర్నూలు నగరంలో జనవరి 12 , 13 తేదీలలో జరిగిన ఉన్న ఎస్టీయూ 75 సంవత్సరాల వజ్రోత్సవ వేడుకల పోస్టర్లను డీఈవో వి నాగరాజు బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్టీయూ నాయకులు మాట్లాడుతూ విద్యారంగ సమస్యలపై ఎస్ టి యు రాజీ లేని పోరాటాలు చేస్తుందని తెలిపారు.వేడుకల్లో పెద్ద ఎత్తున ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, అధ్యాపకులు సంఘ శ్రేయోభిలాషులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. వజ్రోత్సవ పోస్టర్ ఆవిష్కరణలు తాలూకా స్థాయిలో మండల స్థాయిలో కూడా నిర్వహిస్తున్నట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్టియు జిల్లా అధ్యక్షుడు జి సూర్యుడు, ప్రధాన కార్యదర్శి ఎన్ రమణారెడ్డి ,రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ ,రాష్ట్ర కౌన్సిలర్ పణి భూషణ్ , జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ , నాగభూషణ, జిల్లా ఉపాధ్యక్షులు దారం చంద్రశేఖర్, సీనియర్ నాయకులు కిష్టప్ప సురేష్, కిషోర్,కుల్లాయప్ప,రామకృష్ణ, సుబ్బరాయుడు,వెంకటేష్ డేనియల్ తదితరులు పాల్గొన్నారు.

## వి ట్రస్ట్ జాతీయ పురస్కారంకోసం దరఖాస్తు చేసుకోండి

రాయదుర్గం టౌన్ న్యూస్ : సేవలను ప్రోత్సాహిద్దాం,సేవకులను తయారు చేయాలనే ఉద్దేశంతో వి ట్రస్ట్ ఆధ్వర్యంలో జాతీయ పురస్కారాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎమ్.విజయ్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.మా స్వచ్ఛంద సంస్థ వార్షికోత్సవం సందర్భంగా...సమాజ సేవకు కృషి చేస్తూ, ప్రోత్సాహం అందించాలనే ఉద్దేశంతో ఈ నెల 30 వ తేదీన రాయదుర్గం పట్టణంలో జరుగు జాతీయ పురస్కారా కార్యక్రమంలో భాగంగా కర్నాటక,ఆంధ్ర ప్రదేశ్,తెలంగాణా రాష్ట్ర సమాజ సేవకులలో మీ పేరు,మీ సేవలు,సంబంధిత వివరాలతో నమోదు చేసుకోవాలన్నారు.మీ సేవలు సోషల్ మీడియా మాద్యమాలలో గమనిస్తున్నామని,ఇలాగే ముమ్ముందు మరిన్నో సేవలు సమాజానికి అందించేందుకు కృషి చేయాలని కోరుతూ.. మా పురస్కార గౌరవాన్ని కూడా స్వీకరిస్తారని తెలిపారు. వివరాలకు సెల్ నెం:83092 57566, 6302800481 సంప్రదించాలని తెలిపారు.

## ఉత్సాహంగా సాగిన ఆడుదాం ఆంధ్ర క్రికెట్ పోటీలు



శింగనమల మేజర్ న్యూస్ : మండల పరిధిలోని చిన్నమట్ల గొంది గ్రామంలో బుధవారం ఆడుదాం ఆంధ్ర ఆటలలో పోటీలలో భాగంగా చిన్నమట్ల గొంది, పెద్ద మట్ల గొంది గ్రామాల మధ్య బుధవారం క్రికెట్ పోటీలు నిర్వహించింది. ఈ పోటీలో పెద్దమట్ల గొంది గ్రామం విజయం సాధించింది. ఈ ఆడుదాం ఆంధ్ర క్రికెట్ ప్రారంభం కాగా ఇందులో పెద్దమట్ల గొంది గ్రామం క్రికెట్ టీం 10 ఓవర్లకు 96 పరుగులు చేయగా 97 పరుగులు లక్ష్యంతో విజయం సాధించాలని చిన్నమట్ల గొంది క్రికెట్ జట్టు బరిలోకి దిగగా 53 పరుగులకే పరాజయం పాలయ్యింది. పెద్దమట్ల గొంది క్రికెట్ ఓపెనర్ బ్యాట్స్మెన్ చంద్ర 35 బంతుల్లో 54 పరుగులు చేసి పెద్దమట్ల గొంది టీం 10 ఓవర్లకు 96 పరుగులు లక్ష్యాన్ని వైపు తీసుకెళ్లిన ఓపెనర్ చంద్ర టీము గెలవడానికి అవకాశాలు చాలానే ఉన్నాయి. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నర్మద, పిడి భయపరెడ్డి, హర్షవర్ధన్ ,భాష ,విలేజ్ కార్యదర్శి శ్రీనాథ్, వాలంటరీ సురేంద్ర ,ముత్యాల ఆదినారాయణ రెడ్డి , కడిమి నారాయణస్వామి ,అమర్నాథ్, మదన్మోహన్, ధనుంజయ, యోగి, శశిధర్ రెడ్డి, సుమంత్, బిల్లా కిరణ్ రామ్, చరణ్ తేజ పాల్గొన్నారు.

## ఉద్యానవన పంటలను పరిశీలించిన జిల్లా అధికారులు



**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :** మండలం పరిధిలోని రోటరీ పురం, జంతలూరు , కొట్టాలపల్లి గ్రామంలోని సమగ్ర ఉద్యాన అభివృద్ధి పథకం కింద మొదటి సంవత్సరం రాయితీ కోసం నమోదు చేసుకున్న దానిమ్మ, అరటి మరియు పందిరి ద్వారా సాగు చేస్తున్న ద్రాక్ష తోటలను జిల్లా ఉద్యాన అధికారి బి.రఘునాథరెడ్డి, ఉద్యాన సహాయ సంచాలకులు బివి నరసింహారావు బుధవారం క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించారు. దానిమ్మ, అరటి పంటలలో ప్రస్తుత నెలలో తీసుకోవలసిన సస్యరక్షణ చర్యలు, సాగు విధానాలను , గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల ఉద్యాన అధికారి ఎం. శైలజ , రైతు భరోసా కేంద్రం అధికారులు నేత్ర, జగన్ , రైతులు పాల్గొన్నారు.

## పెనుగొండ బాబా ఫక్రుద్దీన్ గంధంలో పాల్గొన్న వక్ఫ్ బోర్డు చైర్మన్



కదిరి టౌన్, మేజర్ న్యూస్ : పెనుగొండ దర్గా పీఠాధిపతి తాజ్ బాబా గురించి మహోత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. బాబా ఫక్రుద్దీన్ గంధము ఊరేగింపులో భాగంగా పెనుగొండ మాజీ మంత్రి శంకర్ నారాయణ తో పాటు వక్ఫ్ బోర్డు చైర్మన్ మొగల్ నూరుల్లా, పెనుకొండ కౌన్సిలర్ సద్దాం, వక్ఫ్ బోర్డు డైరెక్టర్ రిజ్వాన్, వైసీపీ నాయకులు బాషా ఖాన్, ఎహాసన్ తదితరులు పాల్గొ న్నారు.

## జిల్లాకు చేరిన పదవ తరగతి పరీక్షల జవాబు పత్రాలు



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: వచ్చే ఏడాది మార్చిలో జరిగే పదవ తరగతి పరీక్షల జవాబు పత్రాలు బుధవారం జిల్లాకు వచ్చాయి. జిల్లా పరీక్షల విభాగం కమిషనర్ గోవిందు నాయక్ తన సిబ్బందితో కలిసి జవాబు పత్రాలను కె ఎస్ ఆర్ బాలికల పాఠశాలలో భద్రపరిచారు. ఆయన మాట్లాడుతూ వచ్చే ఏడాది మార్చిలో సుమారు 40,300 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలకు హాజరుకానున్నారని, ఇప్పటివరకు జిల్లాకు ఐదు లక్షల 50 వేల జవాబు పత్రాలను వచ్చాయని గోవిందు నాయక్ తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి కలవకుండా పరీక్షలు నిర్వహించేందుకు అన్ని చర్యలు చేపడతామని ఆయన తెలిపారు.

# కుష్టువ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తించాలి

### జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారి డా. ఈబిదేవి



అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ : జాతీయ కుష్ఠు వ్యాధి నిర్మూలన కార్యక్రమము లో భాగముగా 27/12/2023 నుండి 12/01/2024 వరకు జిల్లా వ్యాప్తంగా జరుగు కుష్ఠు వ్యాధి సర్వే కారక్రమాన్ని అనంతపురం పట్టణం ఇందిరానగర్ పట్టణ ప్రాథ మిక ఆరోగ్య లో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా ఈ బి దేవి. ప్రారంభించి ఆరోగ్య శాఖ క్షేత్ర స్థాయి. సిబ్బంది ఏ .యన్ .యం . మరియు ఆశా కార్యకర్త లు కు సర్వే నిర్వహణకు సంబంధించి తగు సూచనలు చేశారు ,కుష్టువ్యాధి సోకినా వారి గుర్తింపు కోసం ప్రతి ఇంటినందు వుండు ప్రతి వ్యక్తిని పరీక్షించాలని , ఏ రకమైన కుష్టువ్యాధి అనుమానిత స్పర్శ లేని మచ్చలు వున్నా ,కాళ్ళు చేతులు తిమ్మెరలు లేదా జోములు కలిగి వున్నా , బొబ్బలు రావడం వున్నా ,చేతి వేళ్ళు ,కాలి వేళ్ళు వంకర్లు తిరిగి అంగవైకల్యం వున్నా అట్టివారిని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లకు పంపి డాక్టర్స్ చేత వ్యాధిని నిర్ధారించి తగు మందులు ఉచితంగా ఇవ్వాలని , అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల నందు కుష్ఠు వ్యాధి మందులు అందుబాటులో వుంచుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమములో , కుష్ఠు విభాగం జిల్లా అధికారి డా అనుపమ జేమ్స్ ,డా.గంగాధర్ రెడ్డి , పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యుడు డా . రోహిత్ నాయుడు ,పి యం ఓ. నాగన్న , హెచ్ ఈ ఓ సత్యనారాయణ. డి పి యం ఓ. సూర్యప్రకాష్ రెడ్డి ,మొదలగువారు పాల్గొన్నారు.

# ఫిర్యాదుల విచారణ పారదర్శకంగా చేపడుతున్నాం : డిఆర్ఓ



పుట్టపర్తి మేజర్ న్యూస్: సత్యసాయి జిల్లాలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణకు సంబంధించిన ఫిర్యాదుల అంశాలపై పారదర్శకంగా విచారణ చేపట్టి తుది ఓటరు జాబితా సిద్ధం చేయనున్నట్లు డిఆర్ఓ కొండయ్య తెలిపారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎన్నికల విభాగం డిప్యూటీ తాసిల్దార్ మైనుద్దీన్, బిజెపి పార్టీ ప్రతినిధులు అమర దేవేంద్ర, కాంగ్రెస్ గంగాద్రి, తెలుగుదేశం రామాంజనేయులు, సిపిఎం నాయకులు గంగాధర్ ,జనసేన శ్రీనివాసులు, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి దండు నాగరాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫారం 6,7, 8, 9 ఓటర్ల నమోదులో మార్పులు, చేర్పులు, తొలగింపు లకు సంబంధించిన ఇతరత్రా వివరాలను సమావేశంలో వెల్లడించారు. ఫారం 6 కు సంబంధించి 90,872 క్లెయిమ్స్ స్వీకరించగా, ఇందులో 80,781 పరిష్కరించడం జరిగిందని, 10,086 వరకు తిరస్కరించ బడ్డాయని, 4 ఆమోదం, ఒకటి పెండింగ్ దశలో ఉన్నట్లు తెలిపారు. ఫారం 7కు సంబంధించి 62,227 క్లైమ్స్ స్వీకరించగా ఇందులో 48,542 పరిష్కారం కాగా 13,617 తిరస్కరించడం జరిగిందని, 5 ఆమోదం,63 పెండింగ్ లో ఉన్నట్లు తెలిపారు. ఫామ్ 8 కు సంబంధించి 60,679 క్లెయిమ్స్ స్వీకరించగా ఇందులో 57,333 దాకా పరిష్కరించబడినవని, 3,330 తిరస్కరణ, 16 ఆమోదం కాబడిన ట్లు డిఆర్ఓ తెలిపారు.

## రీసర్వే ప్రక్రియను వేగవంతం చేయాలి

**– వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్**

**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** జిల్లాలో రీసర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం అనంతపురం నగరంలోని జాయింట్ కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి రీసర్వే ప్రక్రియపై డిఆర్ఓ, ఆర్డీవోలు, సర్వే ఎడి, తహసీల్దార్ లు, రీసర్వే డిప్యూటీ తహసీల్దార్ లు, తదితరులతో జాయింట్ కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ పేజ్ -3లో భాగంగా జిల్లాలో 115 గ్రామాలలో రీసర్వే ప్రక్రియను చేపట్టడం జరగగా, అందులో ఇప్పటివరకు 94 గ్రామాల్లో గ్రౌండ్ టూ థింగ్, గ్రౌండ్ వ్యాలుడేషన్ పూర్తి చేసి డిఎల్ఆర్ (డ్రాఫ్ట్ ల్యాండ్ రిజిస్టర్) పూర్తి చేయడం జరిగిందన్నారు. పూర్తయిన గ్రామాల్లో భూహక్కుపత్రాలు పంపిణీ, స్టోన్ ప్లాంటేషన్ ఈనెలాఖరులోపు పూర్తి చేయాలన్నారు. మిగిలిన 21 గ్రామాల్లో డిసెంబర్ 31 లోగా గ్రౌండ్ టూ థింగ్, గ్రౌండ్ వ్యాలుడేషన్ పూర్తి చేసి డిఎల్ఆర్ ప్రక్రియను తప్పనిసరిగా పూర్తి చేయాలన్నారు. సంబంధిత మండలాల అధికారులు ప్రత్యేక దృష్టి సారించి సకాలంలో రీసర్వే ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. పేజ్ -4లో భాగంగా జిల్లాలో 120 గ్రామాలను రీసర్వే కింద ఎంపిక చేయడం జరగగా, ఎంపిక చేసిన గ్రామాల్లో రీసర్వే ప్రక్రియను మొదలు పెట్టాలన్నారు. మరింత వేగవంతంగా రీసర్వే అయిన చేపట్టాల్సిన అవసరం ఉందని, రీసర్వే కింద కేటాయించిన లక్ష్యాలను సకాలంలో చేరుకోవాలని జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్ఓ గాయత్రీ దేవి, కలెక్టరేట్ సూపరింటెండెంట్ బాలాజీ, సర్వే ఆఫ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి రూప్లనాయక్, రీసర్వే తహసీల్దార్ మారుతి, తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్ కార్యాలయం ముందు టిడిపి కౌన్సిలర్ల నిరసన



తాడిపత్రి మేజర్ న్యూస్: తాడిపత్రి పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయం ముందు టిడిపి కౌన్సిలర్లు బుధవారం నిరసన చేపట్టారు. నిరసనలో భాగంగా పట్టణంలోని విద్యుత్ స్తంభాలకు ఉన్న వైసీపీ జెండాలను తొలగించాలని ఆర్డిఓ వెంకటేష్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మల్లికార్జున మీడియాతో మాట్లాడుతూ చట్ట ప్రకారంగా నియమ నిబంధనల మేరకే తొలగించాలని ఆర్డీవోని కోరినట్లు తెలిపారు. ఈ విషయంపై ఉన్నతాధికారిగా బాధ్యత తీసుకొని లిఖిత పూర్వకంగా వివరణ ఇచ్చేవరకు కార్యాలయం ముందు నిరసన విరమించే ప్రసక్తి ఉండదని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ వైస్ చైర్మన్ రహీం, కౌన్సిలర్స్ కొత్తపల్లి మల్లికార్జున, తస్లీమా తాజ్, లక్ష్మీదేవి పాల్గొన్నారు.

## రొళ్లలో అయ్యప్ప స్వామి మండల పూజ

రొళ్ల, మేజర్ న్యూస్ : రొళ్ల మండల కేంద్రంలోని నరసింహ స్వామి ఆలయం ఆవరణంలో వెలసిన అయ్యప్ప స్వామి దేవాలయం లో అయ్యప్ప భక్త మండలి వారు రొళ్లలో అయ్యప్ప మాల ధరించిన అయ్యప్ప స్వాములు మండలం పూజ, అగ్ని గుండ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యశ్వర స్వామి, మహా గణపతి, మాళికాపురోతమ సమేత భక్త మండలి వారి ఆధ్వర్యంలో అగ్ని ప్రతిష్ట, గణపతి హోమం, యోగేశ్వరాదనం, నవగ్రహ హోమం, తత్వా హోమం, కళ హోమం, అంగహోమం, పూర్ణ హతి, షోడషోపచారం పూజ, మహా మంగళరాతి, తీర్థ ప్రసాద వినియోగం, అన్న దాన కార్యక్రమం, స్వామి వారి విగ్రహం ఊరేగింపు, తదితర కార్యక్రమాలు వేడుకగా నిర్వహించారు. ఈ ఉత్సవానికి అధిక సంఖ్యాకులు పాల్గొని స్వామి వారికీ ప్రత్యేక పూజలు చేయించి మొక్కులు చెల్లించుకున్నారు.

# మహాశక్తివంతమైనది మౌనం





**-ప్రతి ప్రాణిని నడిపించేది సృష్టికర్తే**
**-కర్మలనుఅనుభవించడం కోసమే దేహం**
**-రమణుని దివ్య ఆశీస్సులు మనందరిలో ఉన్నాయి**
**-ఆధ్యాత్మిక సామాజిక సేవలు రమణ మహర్షి ఆశ్రమం**
**-నేడు రమణుడి 144వ జయంతి..**
**ట్రస్ట్ చైర్మన్ చిప్పల వెంకప్ప**

**ధర్మవరం మేజర్ న్యూస్.** ఏ కర్మలను అనుభవించడం కోసం ఈ దేహం లభించిందో వాటిని అనుభవించే తీరాలి. వాటిని వదిలేయడం అనేది వ్యక్తి యొక్క ఇష్టల మీద ఏమాత్రం ఆధారపడి ఉండదు... మహర్షి ఇలా సెలవిచ్చారు.

"ప్రతి ప్రాణినీ దాని ప్రారబ్దం ప్రకారం సృష్టికర్త నడిపిస్తాడు. ఎంత ప్రయత్నించినా సరే జరగనిది జరగదు. నివారించటానికి ఎంత ప్రయత్నించినా సరే జరగనున్నది జరగక మానదు. దీనికి తిరుగులేదు. అందువల్ల అన్నింటికన్నా శ్రేష్టమైన పద్ధతి మౌనంగా ఉండటం ఉత్తమం"

**-ఇది భగవాన్ శ్రీ మహర్షి నోట వచ్చే నిత్య పలుకులు...**

ఎవరికి ఎంత కష్టం వచ్చినా ఆదుకోవడానికి కొందరు అవతరిస్తుంటారు. సమాజ హితం కోసం జీవితం దారపోస్తుంటారు. అలాంటి ఉత్తమ గుణం ఉన్న వారిలో భగవాన్ శ్రీ రమణ మహర్షి ఒకరు. ఆయన సమాజ శ్రేయస్సు కోసం ఏళ్ల కొద్దీ ఆత్మ ధ్యానంలోకి వెళ్లి మహర్షి గా మారారు. ధ్యానం ద్వారా ఈశ్వరుడులో విలీనమయ్యారని భక్తుల నమ్మకం. ఆయన హితబోధనలతోనే చాలామంది ఎన్నో ట్రస్టు నెలకొల్పి పేదలకు ఆధ్యాత్మిక చింతనతో పాటు సేవా కార్యకలాపాలు నిర్వహిస్తున్నారటంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. అటువంటిదే ధర్మవరంలోని మార్కెట్ యార్డ్ వద్ద గల అరుణాచలేశ్వర ఆశ్రమాన్ని ఏర్పాటు చేసిన శ్రీ భగవాన్ రమణ మహర్షి ఆశ్రమ ట్రస్టు. ట్రస్టు నిర్వాహకులు భక్తులు రమణ మహర్షి బోధనలు ఆయన అనుసరించిన మార్గంలో నడుస్తూ ఎన్నో ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. 2011వ సంవత్సరంలో రమణ మహర్షి ఆశీస్సులతో నెలకొల్పిన ఈ ట్రస్టు దినదినాభివృద్ధి చెందుతూ వేలాదిమంది భక్తులతో వివిధ సేవా కార్యక్రమాల ద్వారా దినదినాభివృద్ధి చెందుతోంది అనడంలో ఎటువంటి సంకోచం లేదు.

**రమణుని ఆశీస్సులతో సేవలో పునీతులవుతున్న భక్తులు....**

రమణ మహర్షి ఆధ్యాత్మిక బోధనలు ఆయన సూక్తులకు మంత్రముగ్ధులైన ధర్మవరం చెందిన చిప్పల వెంకప్ప స్వయంగా తమిళనాడు రాష్ట్రం తిరువన్నామలై లోని అరుణాచలేశ్వర ఆలయాన్ని సందర్శించారు ఆయన మహిమలను తెలుసుకున్నారు మహర్షిపై తనకున్న అత్యంత భక్తి భావం విశ్వాసం పెంచుకొని ఆయన చూపిన మార్గంలో నడుస్తూ తన ఇంటర్ నుంచే సేవలు ప్రారంభించాడు 12 ఏళ్ల క్రితం తన స్వగృహంలో మొదలుపెట్టిన సేవా కార్యక్రమాలు ఆ తరువాత దిన దినాభివృద్ధి చెందుతూ రమణ మహర్షి పేరుతో ఏకంగా ఆశ్రమాన్ని నెలకొల్పి నిరంతరం ఆయన సేవలో పరితపిస్తున్నారు. ఆయన చూపిన మార్గమే శిరోధార్యం అంటూ ఎన్ని కష్టనష్టాలను ఎదురొచ్చిన రమణుని తలుచుకుంటూ ముందుకు సాగడం తో తన అనుకున్న లక్ష్యాన్ని నిర్విఘ్నంగా పూర్తి చేస్తూ తన భక్తి భావాన్ని చాటుతూ వచ్చాడు. 2015లో ప్రత్యేక ఆశ్రమాన్ని ఏర్పాటు చేసి నిత్య నివేదనలు భక్తులకు అందిస్తున్నారు. ఈ ట్రస్టు ద్వారా వేలాదిమంది పేదలకు ఉచితంగా బియ్యం దుస్తులు అందిస్తున్నారు. వైద్య శిబిరాలతో పాటు ప్రతి పౌర్ణమి రోజున అదేవిధంగా రమణుని జయంతి వంటి ప్రత్యేక కార్యక్రమాల ద్వారా అన్నదానం నిర్వహిస్తున్నారు.

**గురువుకు నిత్య నివేదనలు.**

ధర్మవరంలోని మార్కెట్ యార్డ్ వద్ద ఓ వ్యవసాయ క్షేత్రం నందు ప్రత్యేక గదిలో రమణ మహర్షి చిత్రపటాన్ని ఏర్పాటు చేసి నిత్య నివేదనలతో శిష్య బృందం తరిస్తోంది. అరుణాచలేశ్వర ఆలయంలో ఏ విధంగా అక్కడ పూజలు అందుకుంటున్నారో అదే పద్ధతిలో ఇక్కడ కూడా రోజు ఉదయం సాయంత్రం నిత్య పూజలు భజనలు నిర్వహిస్తుంటారు. మహర్షి జయంతి రోజున ప్రత్యేక పూజలు హోమాలు నిర్వహిస్తుండడం వల్ల ఆ ప్రాంతమంతా భక్తాదులతో కిక్కిరిసిపోతూ ఉంటుంది. రమణ మహర్షి పట్ల అమితానందాన్ని పొందుతున్న పలువురు భక్తులు రమణ మహర్షి పేరిట ధన ధాన్యాధులను సమర్పిస్తుంటారు. వచ్చిన ధన ధాన్యాలను పేదలకు



నిత్యవసర సరుకులు ఉచితంగా పంపిణీ చేస్తూనే మరోవైపు అన్నదానం చేస్తూ భక్తులలో మహర్షి పట్ల తమ భక్తి భావాన్ని పెంపొందించడంలో ట్రస్ట్ చేస్తున్న కృషి మరువలేనిది.

**మహా ఆధ్యాత్మిక శక్తి కేంద్రం అరుణాచలం.....**

ప్రపంచానికి అంతటికి ఆధ్యాత్మిక శక్తి కేంద్రం అరుణాచలం. ప్రదక్షిణ సమయంలో శరీరం పనిచేస్తున్న మనస్సు శాంతి లో మునిగి తేలుతుంది. దీనినే"సంచార సమాధి" అని కూడా అంటారు. ప్రతిక్షణం చేయగా చేయగా సహజ సమాధి లభిస్తుంది. గిరి ప్రదక్షిణ వలన ఊహించటానికి వీలు లేనన్ని శుభాలు సమకూరుతాయన్నది భక్తుల దృడ సంకల్పం.

**నేడు రమణ మహర్షి జయంతి వేడుకలు..**

రమణ మహర్షి 144వ జయంతి వేడుకలు రమణ మహర్షి ట్రస్ట్ చైర్మన్ చిప్పల వెంకప్ప ఆధ్వర్యంలో భారీ ఎత్తున నిర్వహించడానికి నిర్వాకులు అన్ని ఏర్పాట్లు చేశారు. గురువారం ఉదయం మహాగణపతి హోమాలు, గోపూజ, మహర్షి చిత్రపటం ఊరేగింపు తో వేడుకలు ప్రారంభమవుతాయని నిర్వాహకులు తెలిపారు. పూజా కార్యక్రమాలు మధ్యాహ్నం 12:30 గంటల నుంచి అన్నదాన కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు ట్రస్ట్ చైర్మన్ చిప్పల వెంకప్ప తెలిపారు.

**దాతల సహకారం తోనే సేవా కార్యక్రమాలు....**
**శ్రీ శివ భగవాన్ రమణ మహర్షి ట్రస్ట్ చైర్మన్ చిప్పల వెంకప్ప**

రమణ మహర్షి పట్ల దాతలుకున్న ప్రగాఢ విశ్వాసం నమ్మకమే ట్రస్టును ముందుకు తీసుకెల్తోంది. నిత్యం దీప దూప నైవేద్యాలతో పాటు ప్రత్యేక పూజలు మహర్షికి అందిస్తున్నాము. ఇందుకోసం సైదం ప్రత్యేకంగా పోత్సహిస్తూ తమ వ్యవసాయ పొలంలో రమణ మహర్షి ఆశ్రమానికి అవకాశం కల్పించారు. దాతలు మరింత ముందుకు వచ్చి సహకరిస్తే రమణ మహర్షికి పక్కాగా ఆలయాన్ని నిర్మించి మహర్షి మహిమలను ప్రజలందరికీ చేరవేస్తాం. ఆయన ఇచ్చిన బోధనలు సూక్తులు ద్వారా మానవులందరిలో ప్రేమ సత్యభావం ఆధ్యాత్మికత భావనను పెంపొందిస్తున్నాం. మొదట్లో కొద్ది మంది భక్తులతో ప్రారంభమైన రమణ మహర్షి సేవలు ఇంతింతై వటుడింతై అన్న సామెతను నిజం చేస్తూ వందలాదిమంది భక్తులతో ఆశ్రమం కిటకిటలాడుతోంది. వృద్ధులకు ఆపనార్థం అందిస్తున్నాం. రమణ మహర్షి ట్రస్టు నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ తోచిన కాటికి దాతృత్వాన్ని చాటితే ఆలయ నిర్మాణాన్ని త్వరలోనే పూర్తి చేసి రమణుని సేవలో మరింత పునీతులవుదాం.

# నైపుణ్యాలను వెలికి తీసేందుకే "ఆడుదాం ఆంధ్ర"

**- ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో క్రీడాకారులను వెలికి తీయడం వారిలో నైపుణ్యాలను మరింతగా పెంచడానికి "ఆడుదాం ఆంధ్ర" అనే కార్యక్రమాన్ని నిర్వహించడం సంతోషించదగ్గ విషయమని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా రెండవ రోజు పట్టణంలోని ప్రభుత్వ బాలుర క్రీడా మైదానంలో క్రికెట్ క్రీడలను వారు ప్రారంభించారు. తదుపరి క్రికెట్ క్రీడాకారులను పరిచయం చేసుకొని ఆట గెలుపుకు వారు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలోని అన్ని సచివాలయాల పరిధిలో స్థానిక ప్రజాప్రతినిధులు అధికారుల సహాయ సహకారాలతో ఈ క్రీడలు ప్రారంభిస్తున్నామని, రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి చేపట్టిన ఈ క్రీడలు సంబరాలు జరుపుకోవడం క్రీడాకారులకు ఒక వరంలాగా మారిందని తెలిపారు. వివిధ రకాల క్రీడలను తెలిపిన శెట్టి రోజుల్లో నిర్వహిస్తున్నామని, ఆసక్తి గల క్రీడాకారులు అందులో పాల్గొని మంచి నైపుణ్యాన్ని పొందితే భవిష్యత్తు బంగారు భవిష్యత్తు అవుతుందని తెలిపారు. యువత క్రీడారంగంలో కూడా రాణించాలనే సంకల్పంతోనే ప్రభుత్వం ఆడుదాం ఆంధ్రకు శ్రీకారం చుట్టిందని వారు తెలిపారు. క్రీడలతో మానసిక ఉల్లాసము, విద్యార్థుల కోసం కోట్లను ప్రభుత్వం ఖర్చు చేస్తుందన్నారు. టీవీలు, సెల్ ఫోన్లకు, బానిసలు కాకుండా విద్యార్థులను, యువకులను క్రీడల పట్ల ఆసక్తి చూపేలా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రోత్సహించడం ఆనందదాయకమన్నారు. క్రీడా స్ఫూర్తిని పెంచేలా ప్రతి కీరకారుడు తన యొక్క సత్తాను చాటాలని పిలుపునిచ్చారు. తదుపరి ఆర్ డి టి స్టేడియం తిక్క స్వామి నగర్



సచివాలయం తరఫున ముఖ్యఅతిథిగా కమిషనర్ బండి శేషన్న పాల్గొన్నారు. అక్కడి క్రీడాకారులతో గౌరవ వందనముతో పాటు పరిచయ కార్యక్రమాలు చేసుకుని శుభాకాంక్షలు తెలియజేశారు. తదుపరి కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వ బాలుర గ్రౌండ్లో గూడ్స్ కొట్టాల సచివాలయానికి చెందిన రెండు జట్లు, ఇందులో బీ టీం విజేతగా, తదుపరి చంద్రబాబు నగర్ సచివాలయంలో రెండు టీముల్లో ఏ. టీం విజేతగా, శారద నగర్ సచివాలయంలో రెండు టీములు గాను బి. విజేతగా, టీచర్స్ కాలనీలో రెండు టీములుగాను ఏ. టీం విజేతగా, తదుపరి తిక్క స్వామి నగర్ సచివాలయం పరిధిలో రెండు టీములుగాను ఏ. టీం విజేతగా నిలిచిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కాచర్ల లక్ష్మి, వైస్ చైర్మన్లు వేముల జయరాం రెడ్డి, శంషాద్ బేగం, మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి, మేనేజర్ ఆనంద్ కుమార్, పట్టణ వార్డు కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, అధిక సంఖ్యలో క్రీడాకారులు, పట్టణ ప్రజలు పాల్గొని విజయవంతం చేశారు.

## కొల్లాపురం ఆలయానికి రూ.40వేలు విరాళం



**రొద్దం, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని పాత ఎస్సీ కాలనీలో గల పురాతనమైన కొల్లాపురం దేవాలయం పునర్ నిర్మాణం కొరకు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కమిటీ అధ్యక్షుడు ఈ చిన్నప్పయ్య రూ.40వేల చెక్కును గుడి కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సీ కాలనీవాసులు ఈ చిన్నప్పయ్యకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి అధికారి ప్రతినిధి రొద్దం నరసింహులు, చంద్రమోహన్, సిద్ధన్న, కాంట్రాక్టర్ కిష్ట, నామాల గంగయ్య, ఉగ్రప్ప, తిప్పన్న, నరేష్, తదితరులు ఉన్నారు.

## ప్రభాస్ అభిమానికి రూ.2లక్షలు ఆర్థిక సహాయం

**- ధర్మవరం ప్రభాస్ ఫ్యాన్స్ అసోసియేషన్**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ఇటీవల సలార్ మూవీ సినిమా రిలీజ్ సందర్భంగా ధర్మవరంలోని థియేటర్లో ప్రభాస్ అభిమాని బాలరాజు ఫ్లెక్సీ కడుతుండగా అనుకోకుండా విద్యుత్ షాక్ తగిలి మృతి చెందడం జరిగింది. మృతి చెందిన వ్యక్తి మామిళ్లపల్లెకు చెందిన బాలరాజు (29). సమాచారం అందుకున్న ధర్మవరం ప్రభాస్ ఫ్యాన్స్ అసోసియేషన్ వారు సినీ యాక్టర్ ప్రభాస్ పిఎ రామకృష్ణతో చర్చించారు. అనంతరం మృతుడు బాలరాజు ఇంటికి వెళ్లి, బాలరాజు భార్య బ్యాంకు ఖాతాలోకి రెండు లక్షల రూపాయల ఆర్థిక సహాయం చేయడం జరిగిందని అధ్యక్షులు శివకృష్ణ, ఉపాధ్యక్షులు వాల్మీకి సురేష్, కార్యదర్శి అశు, సహకార దర్శి ఆది తెలిపారు. భవిష్యత్తులో కూడా ఈ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు. మృతి చెందిన బాలరాజు కు ఇద్దరు కుమారులు ఉన్నారు.

## ఈ క్రీడా సామాగ్రితో ఆడేదెట్టన్నా.! జగనన్న



మడకశిర మేజర్ న్యూస్ : ప్రభుత్వ ఆశయం మంచిదే అయినా ఆశయాలకు కనుగుణంగా క్రీడా సామాగ్రి సరఫరా చేసే సంస్థ బేజవాబ్దాతో ఆడుదాం ఆంధ్ర అబాసు పాలు అవుతోంది. ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారుల్లో దాగి నైపుణ్యాన్ని వెలికి తీయడంతో పాటు నలుదిశల వారి కీర్తిని వెద జెల్లింప చేయాలన్న సంకల్పంతో కోట్లాది రూపాయలు వెచ్చించి ఆడుదాం ఆంధ్రా పథకాన్ని అందుబాటులోకి తెచ్చింది. క్రీడా సమాగ్రి సరఫరాను టెండర్ ద్వారాదక్కించుకున్న ఓ సంస్థ నియోజక వర్గ వ్యాప్తంగా సకాలం లోనే చేరవేసింది. ఇందులో భాగం గానే గౌడనహళ్లి పంచాయతీ లో ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా అందించిన క్రీడా సమాగ్రి ఆది లోనే డొల్లతనం బహిర్గతం అయ్యింది. క్రీడా సమాగ్రి అందు కొని ఆ నందం తో ఆడుకుందామని వెళ్ళిన క్రీడాకారులకు రెండు క్రికెట్టు బ్యాట్లు విరిగి పోవడం తో నాణ్యత లో డొల్లతనం బయటపడింది . దీంతో జగనన్నా ఈ నాసిరకం క్రీడా పరికరాలతో ఏమి ఆడుతామన్న అనడం వంత్తెంది.

## ఉపాధి పనులను పరిశీలించిన ఏపీడి



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని తిప్పేపల్లి పంచాయ తీలో ఉపాధి పను లను ఏపీ డి శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్క రికి పని కల్పించా లన్నారు. ముఖ్యంగా ఎస్సీ ఎస్టీ కుటుం బాలకు వలస వెళ్లకుం డా వందరోజుల పని కల్పించాలన్నారు. అంతే కాకుండా రైతుల పొలాల్లో ఫారం ఫండ్ ఉద్యాన పంటల పై అవగాహన కల్పించా లన్నారు. ఏ ఒక్కరు కూడా వలస వెళ్లకుం డా చూసే బాధ్యత క్షేత్ర సహాయ సిబ్బందిపై ఉన్నదని హెచ్చరిం చారు. అనంతరం ఎంపీడీవో ఆఫీస్ లో ఉపాధి సిబ్బంది తో సమీక్ష, సమావేశం నిర్వహించి , ప్రతి పంచాయతీలో రెండు వందల మంది కూ లీలకు తగ్గకుండా పని కల్పించాలని సిబ్బం దిని ఆదేశించారు. హౌసింగ్ కింద 90 రోజులు , మస్టర్ వేసి ఉపాధి హామీ ద్వారా 24609 రూపాయలు చెల్లిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ సోమశేఖర్ రెడ్డి, ఈసీ ఆంజనేయులు, రాజారెడ్డి, రాజేంద్ర, నాగముని, చంద్రారెడ్డి పాల్గొన్నారు.

## రెండో రోజుకు చేరిన మున్సిపల్ కార్మికుల సమ్మె



కదిరి, మేజర్ న్యూస్ : మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్క రించాలని చేపట్టిన నిరవధిక బుధవారం తో సమ్మె రెండో రోజుకు చేరుకుంది. స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద మోకాళ్ల నిలబడి నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని, మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని, కనీస వేతనం ఇవ్వా లని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను కార్మికులు చేయాలని, కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వ మొండి వైఖరి ప్రదర్శి స్తున్నది ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచించి న్యాయమైన సమ స్యలు పరిష్కరిం చాలని లేకపోతే ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చ రించారు. ఈ కార్యక్ర మంలో మున్సిపల్ యూనియన్ నాయ కులు తిరుపాలు, బాలకృష్ణ, జనార్ధన, రాజు, చంద్రప్ప, నరసింహులు,రమణ, రామంజి, సూరి తో పాటు సీఐటీయూ జి ఎల్ నరసింహులు, ముస్తాక్, రామ్మోహన్, రైతు సంఘం నాయకులు బి. సుబ్బారెడ్డి, పాల్గొన్నారు.

## గిరిజన హక్కుల పరిర క్షణకు ప్రభుత్వ కృషి : జెడ్పీటీసి

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : అన్ని రంగాలలో వెనుకబడ్డ గిరిజనుల సమగ్ర అభివృద్ధి సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని, 7న విజయ వాడలో నిర్వ హించే గిరిజన శంఖా రావం కార్యక్రమానికి గిరిజనులందరూ తరలివచ్చి విజయ వంతం చేయాలని జెడ్పీటీసి తిరుమల సేవే నాయక్ కోరారు. గిరిజనులు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలని ప్రభు త్వం పలు సంక్షేమ అభివృద్ధి పథకాలను అమలు చేస్తోందని, గిరిజనుల హక్కుల పరిరక్షణ ధ్యేయంగా పలు చర్యలు చేప ట్టిందన్నారు. గిరిజ నుల అభివృద్ధి కోసం తండాలను ప్రత్యేక పంచాయతీలుగా ఏర్పాటు చేసింద న్నారు. గిరిజనుల హక్కుల పరిరక్షణ లక్ష్యంగా గిరిజను లందరూ ఐక్యంగా ముందుకెళ్లిన అభివృద్ధి సాధిస్తా రన్నారు. 7వ తేదీన విజయవాడ తుమ్మ లపల్లి కళాక్షేత్రంలో నిర్వహించే గిరిజన శంఖారావం విజయ వంతం చేయడానికి రాష్ట్రవ్యాప్తంగా గల గిరిజనులందరూ హాజరుకావాలని, అనంతరం గోడప త్రికను ఆవిష్క రించారు. ఈ కార్యక్రమం లో జిపిఎస్ జాతీయ ఉపాధ్యక్షులు మల్లికార్జున నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యద ర్శి శ్రీనివాసులు నాయక్, రాయలసీమ జిల్లాల అధ్యక్షులు భాస్కర్ నాయక్, సుమతి భాస్కర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## వాణిజ్య పంటగా తొలిసారి నన్నారి సాగు : హార్టికల్చర్ అధికారి



ముదిగుబ్బ, మేజర్ న్యూస్: ప్రతి ఏటా వేసవి కాలంలో వేసవి తాపా నికి, దాహార్తికి గుర య్యే ప్రజలకు శాంత్వ న కల్పిస్తూ రాయ లసీ మ ప్రత్యేక చల్లని పానీ యంగా నన్నారి ప్రసిద్ధి చెందిందని, నన్నారి పంటను మండల పరిధిలో తొలిసారిగా చెంచువారి పల్లికి చెందిన ఇరువురు రైతులు వాణిజ్య పంటగా సాగు చేయ డం అభినందనీ యమ ని జిల్లా ఉద్యానవన శాఖ అధికారి చంద్ర శేఖర్ పేర్కొన్నారు. బుధవారం సాగుచేసిన పంటను ఆయన పరిశీ లించారు. రైతులకు సూచనలు అందిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లమల అడవులలో విస్తారంగా లభించే సుగంధి పాల చెట్టు వేర్లు నన్నారిగా చల్లని పానీయాల తయారీలో గుర్తింపు పొందాయన న్నారు. గతంలో గిరిజ నులు వీటిని సేకరించి వ్యాపారులకు విక్రయిం చే వారన్నారు. అడవు లలో లభించే ఈ మొక్కను ప్రస్తుతం రైతులు వాణిజ్య పం టగా సాగు చేపట్టారని ఈ పంట సుమారు రెండున్నర సంవ త్సరాల అనంతరం కోతకు వస్తుందన్నారు. ఎకరాకు రెండు నుండి మూడు టన్నుల వరకు దిగుబడి లభిస్తుందన్న రు. టన్ను ధర 2 లక్షల నుండి మూడు లక్షల వరకు రైతులకు లభి స్తుందన్నారు. వేసవిలో చల్లని పానీయాల విక్రయితదారుల నుం డి వచ్చే డిమాండ్ మేరకు నన్నారి వేర్లు కిలో 800 వరకు చెల్లిం చి కొనుగోలు చేస్తార న్నారు. పెద్ద పెద్ద కంపె నీలు నన్నారి షర్బత్తు లను తయారుచేసి బాటిల్ల ద్వారా విక్రయి స్తున్నారన్నారు. ఈ పంటకు మంచి డిమాండ్ ఉంటుం దన్నారు. తద్వారా రైతుకు మంచి ఆదా యం తెలిపారు. మండలంలో తొలిసారి ప్రయోత్మకంగా వాణి జ్య పంటగా గుర్తించి చిన్న కృష్ణారెడ్డి, వెంకటరెడ్డి సుమారు 7 ఎకరాలలో సాగు చేపట్టడం అభినం దినీయమన్నారు. మన ప్రాంతవారణానికి ఈ పంట సరిపోతుం దన్నారు. తక్కువ నీటి అవసరాలు, సాగు వ్యాయాలు తక్కువ న్నారు. వీటి విత్తనా లను సేకరించి నర్సరీ లలో మొక్కలుగా విక్రయిస్తారని రైతులు మదనపల్లి ప్రాంతం నుండి వీటిని సేకరిం చారన్నారు. పంట సాగు సమయంలో సేంద్రియ ఎరువులు వినియోగించిన సత్ఫ లితాలు లభిస్తాయని రైతులకు సూచిం చారు. పంటకోత తర్వాత విక్రయించడం సులభమని తెలిపారు. నాణ్యత కలిగి ఉన్న వ్యాపారులు స్థానికం గానే కొనుగోలు చేయ డం జరుగు తుంద న్నారు .ప్రతి ఏటా ఒకే పంటను సాగు చేయక ప్రత్యామ్నాయ పంట గా ఇటువంటివి రైతు లు చేపట్టిన సత్ఫలితాలు అందుతాయి అన్నారు. అడవి పంట నుండి వాణిజ్య పంట గా మారిన నన్నారి సాగువలన రైతులకు అధిక ఆదాయం లభి స్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి లక్ష్మీనర సింహ, పలువురు రైతులు, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా అయప్పస్వామి పడిపూజ

నల్లచెరువు, మేజర్ న్యూస్ :
మండల పరిధిలోని కుంట్లపల్లి వాండ్ల పల్లిలో యనమల ఆనంద్ రెడ్డి, సోమిరెడ్డి నివాసంలో అయ్యప్ప స్వామి 18మేట్ల పడీపూజ బుధవారం ఘనంగా జరిగింది. గురుస్వామి రొద్దం మనోహర్ రెడ్డి ఆధ్వ ర్యంలో గణపతి భజన మొదలుకొని అయ్యప్ప స్వామి , రాముని పాటలు లోకవీరం, పాటలు పడిపూజ, సత్యమ జ్యోతి, అభిషేకాలు అర్చనలు, హరీర వరాసనం, జోలపాట వరకు భజనలు, దూప దీప నైవేద్యాలను వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.అయ్యప్పమాలదారుల పాటలతో ప్రాంగణ మంతా మారు మోగింది. అనంత్రం భోజనం ఏర్పాటు చేశారు. గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## బుక్కపట్నం చెరువు కింద కాలువల పూడికతీత..

**బుక్కపట్నం మేజర్ న్యూస్** : బుక్కపట్నం మండల కేంద్రంలోని బుక్కపట్నం చెరువు కింద ఉన్న కాలువలను మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం కింద కాలువ పూడికతీతలను బుక్కపట్నం మేజర్ సర్పంచ్ నాగలక్ష్మి రాజు ఆధ్వర్యంలో పూడికతీత పనులను ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలతో పూడికతీత పనులను చేస్తున్నట్లు ఎంపీడీవో జి శ్రీనివాసులు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఏపీవో రామకృష్ణారెడ్డి వైయస్సార్ సిపి నాయకులు కేశప్ప అమర్నాథ్ రెడ్డి పసల నాగభూషణ ఓబులేసు మహమ్మద్ రఫీ , రైతు కూలీలు పాల్గొన్నారు.



## ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలపై విమర్శలు సిగ్గుచేటు..

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : క్రీడాకారులను ప్రోత్సహించాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఆడదాం ఆంధ్ర పేరుతో నిర్వహిస్తున్న క్రీడా పోటీలపై టిడిపి, అనుబంధ సంఘాల నాయకులు విమర్శలు సిగ్గుచేటు అని వైఎస్ఆర్సిపి విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం నరేందర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు టి, సుధీర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్ విమర్శించారు. గురువారం నగరంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతూనే, మరోవైపు క్రీడలను కూడా ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. వ్యాయామం, ఫిట్నెస్, యువకుల్లో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ఆడదాం ఆంధ్ర పోటీలకు ప్రజల నుంచి విశేష స్పందన వస్తుందన్నారు. వైసిపి ప్రభుత్వం ఏ మంచి పనులు చేసిన టిడిపి నాయకులకు నచ్చడం లేదని, ప్రజలకు కూడా ఎవరు ఆ పార్టీని నమ్మే పరిస్థితిలో లేరని ధ్వజమెత్తారు.

## ఎమ్మెల్యే చేతుల మీదుగా ఇన్సూరెన్స్ చెక్కు అందజేత



నల్లమాడ, మేజర్ న్యూస్ : నల్లమడ మండలం వంగర కుంట గ్రామానికి చెందిన గోపాల్ రెడ్డి ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. మృతుడి భార్య లక్ష్మీదేవికి నల్లమాడ ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ఆధ్వర్యంలో జనతా ఇన్సూరెన్స్ చేయడం జరిగింది. దీనితో 2 లక్షలు ఇన్సూరెన్స్ మంజూరు కాగా ఆ మొత్తాన్ని బుధవారం పుట్టపర్తిలో ఎమ్మెల్యే దిద్దికుంట శ్రీధర్ రెడ్డి చేతుల మీదుగా మృతిడి భార్యకు అందించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు ఏ గంగిరెడ్డి, సీఈఓ కేశవ్, సర్పంచ్ కుల్లాయప్ప సిబ్బంది, ఆదినారాయణ ఇతర వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

రొళ్ల, మేజర్ న్యూస్ : రొళ్ల సమీపంలో రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాల పాలైన ఇరువురి పరిస్థితి విషమంగా ఉందని అక్కడి స్థానికులు తెలిపారు.స్థానికుల మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. అగళి మండలం దొక్కలపల్లి గ్రామం రంగయ్య, అమరాపురం మండలం నిద్రగట్ట గ్రామం సిద్దయ్య లు మంగళవారం రాత్రి రొళ్ల గొల్లట్టి గ్రామంలో జరిగిన దేవత ఉత్సవ కార్యక్రమానికి ద్విచక్ర వాహనంలో వచ్చి పాల్గొన్నారు. తిరుగు ప్రయాణంలో ద్విచక్ర వాహనాల్లో ఎదురెదురుగా బలంగా డీ కొనడం తో రోడ్డు మీద పడిన రెండు ద్విచక్ర వాహనాల్లో డ్రైవింగ్ చేస్తున్న ఇరువురికి తీవ్ర గాయాలయ్యాయి. రెండు ద్విచక్ర వాహనాల్లో వెనుక భాగం లో కూర్చొన్న ఇరువురికి చిన్న గాయాలు తప్ప పెద్ద ప్రమాదం జరగలేదు. గాయల పాలైన సిద్దయ్య ను బెంగళూరు నీమాన్స్ కు, రంగయ్య ను తుమకూరు కు చికిత్స కోసం ఆసుపత్రికి తీసుకెళ్లారు.స్థానిక పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేశారు.

# సర్వేడేటా ప్రాసెసింగ్ సెంటర్ ప్రారంభించిన కలెక్టర్



**పుట్టపర్తి మేజర్ న్యూస్:** శ్రీ సత్యసాయిజిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో బుధవారం సర్వే, భూమి రికార్డుల శాఖ డేటా ప్రోసెసింగ్ సెంటర్ గదిని జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు ప్రారంభించారు. జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, డిఆర్ఓ కొండయ్య, ఆర్డీవో భాగ్య రేఖ, ఎడి సర్వే రామకృష్ణ, సర్వే ఇన్స్పెక్టర్ కృపాకర్, డిఐ అంజలీదేవి, రొద్దం సర్వేయర్ మైనోద్దీన్, గోరంట్ల సర్వేయర్ తాతయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం భూ సంస్కరణలతో రెవెన్యూ శాఖ ద్వారా ప్రజలకు, రైతులకు ఎంతో మేలు చేసేలా చర్యలు తీసుకొని రెవెన్యూ వ్యవస్థలో పెను మార్పులు తీసుకొచ్చిందన్నారు. రీ సర్వేలో భాగంగా శాశ్వత భూహక్కు, భూముల సరిహద్దుల గుర్తింపు, చుక్కల భూముల నిషేధిత చర్యలు, డీకేటీ పట్టాలు, లంక భూముల వివరాలు, స్మశానాలకు భూ కేటాయింపు, ఇనాం భూముల పై ఆంక్షలు, భూమి కొనుగోలు పథకం వివరాలు, తదితర అంశాలలోని రెవెన్యూ సమస్యలన్నింటికి పరిష్కార మార్గాలు ఉన్నాయన్నారు. ప్రస్తుతం జిల్లాలో భూముల రి సర్వే ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా జగనన్న భూహక్కు భూ రక్ష కార్యక్రమంలో రి సర్వేకు సంబంధించిన పనులు ఎట్టి పరిస్థితుల్లో పెండింగ్ లేకుండా పూర్తి చేయాలని సూచించారు. ఇదివరకే గుర్తించిన గ్రామ సర్వే నంబర్ల సరిహద్దులను అక్షాంశ రేఖాంశములతో ప్రభుత్వ భూమి ల్యాండ్ పార్సెల్ మ్యాప్ సాఫ్ట్వేర్ (ఎల్.పి. యం) రూపంలో పొందుపరచాలని ఆ తర్వాత వీటి ద్వారా భూమి పట్టాలను క్యూ ఆర్ కోడ్ తో సహా అందించాలని ఆదేశించారు. అత్యాధునిక పద్ధతుల ద్వారా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల మేరకు భూ సమస్యలు పరిష్కరించుటకు సర్వే డేటా ప్రాసెసింగ్ సెంటర్ ద్వారా రెవెన్యూ లోని పలు అంశాలలో పురోగతి సాధించుటకు అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు.

# మూడు రాజధానులకు మద్దతుగా విద్యార్థుల ర్యాలీ

### – మూడు ప్రాంతాల అభివృద్ధి జరగాలి – కదం తొక్కిన విద్యార్థి లోకం



**అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ :** అనంతపురం నగరంలో 2000 పైచిలుకు విద్యార్థులు రాష్ట్ర విద్యార్థి నాయకుడు చంద్రశేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో మూడు ప్రాంతాల అభివృద్ధికి కదం తొక్కినరు అభివృద్ధి వికేంద్రీకరణ సాధన సమితికి టవర్ క్లాక్ నుంచి సప్తగిరి సర్కిల్ వరకు ర్యాలీగా వచ్చి చంద్రశేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో మద్దతు ప్రకటించారు చంద్రశేఖర్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర ఉజ్వల భవిష్యత్ కై సమగ్ర అభివృద్ధి,వికేంద్రీకరణ అన్ని ప్రాంతాల్లో జరగాలి అని సమగ్ర వికేంద్రీకరణ ఆవశ్యకత రాష్ట్రనికి అవసరం అని అనంతపురం దేశంలో 2 వ కరువు జిల్లా ఆనంతపురం అని మా ప్రాంతానికి ప్రత్యేక నిధులు కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు కేటాయించాలని రాష్టానికి సాగునీరు, పరిశ్రమలు, ఉపాధి, మౌలిక వనరులు, సేవారంగల విస్తరణ అవసరం ఉంది అని విద్య,వైద్యం మెరుగైన జీవన ప్రమాణాల సాధనకి మూడు ప్రాంతాల సమాన అభివృద్ధి అవసరం అని 1937 నాటి శ్రీ బాగ్ ఒప్పందం,శ్రీ కృష్ణ ,శ్రీ శివరామకృష్ణన్ కమిటీ వారు కూడ అభివృద్ధి వికేంద్రీకరణ అవసరం అని తేల్చిచొప్పినారు అని ఆ పద్ధతిగా మా ప్రాంత్ర అభివృద్ధి మాకు అవసరం అని వైస్సార్సీపీ ప్రభుత్వం మూడు రాజధానులు నిర్ణయంని స్వాగతిస్తున్నాం అని మూడు రాజధానులకి మద్దతుగా ర్యాలీ కార్యక్రమం చేపట్టి అభివృద్ధి వికేంద్రీకరణ సాధన సమితి రాష్ట్ర స్థాయి సదస్సు కి మద్దతు ఇచ్చాము అని తెలియజేసారు.

కార్యక్రమంలో రామంజి, శ్రీనాథ్,బాలు, సాయి కిరణ్ రెడ్డి,మంజునాథ్ రెడ్డి,సురేష్,లివిత్,సునీల్ నవీన్, ఖాజా, ఇస్మాయిల్, అఫ్జల్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోడౌన్లను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** అనంతపురం నగరంలోని పాత ఆర్డీఓ కార్యాలయం కాంపౌండ్ లో ఉన్న ఈవీఎం గోడౌన్లను జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి తనిఖీ చేశారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు త్రైమాసిక తనిఖీల్లో భాగంగా బుధవారం ఈవీఎంలను భద్రపరిచిన గోడౌన్లను జిల్లా కలెక్టర్ తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఈవీఎం గోడౌన్ లో అంతర్భాగాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అందరి సమక్షంలో ఆయా ఈవీఎం గోదాము లోపల భద్రపరిచిన ఈవీఎం యంత్రాలు, భద్రతా చర్యలను జిల్లా కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలన చేశారు. ఈవీఎంలను భద్రపరిచిన తీరు పట్ల సంతృప్తిని వ్యక్తం చేసి పర్యవేక్షణ రిజిస్టర్ లో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సెల్ సూపరింటెండెంట్ భాస్కర్, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## బాలికల ఉన్నత పాఠశాల ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

బుక్కపట్నం మేజర్ న్యూస్ : బుక్కపట్నం మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ప్రాథమిక బాలిక ఉన్నత పాఠశాలను బుధవారం జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు ఆకస్మిక తనిఖీ చేశారు తనిఖీల్లో భాగంగా పిల్లలకి అందిస్తున్న మిడ్ డే మీల్స్ మరియు భవనాలు స్కూల్ పరిసరాలు తదితర విషయాలను పరిశీలించారు ఈ కార్యక్రమంలో ఆర్డీవో భాగ్యరేఖ ఎమ్మార్వో కరుణాకర్ జిల్లా పరిషత్ బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయులు రెహమాన్ వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.



## పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్పీ..

**అమడగూరు, మేజర్ న్యూస్ న్యూస్ :** స్థానిక మండల పోలీస్ స్టేషన్ ను బుధ వారం సత్యసాయి జిల్లా ఎస్పీ మాధవ రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. స్టేషన్లో ఉన్న పలు రికార్డులను పరిశీ లించి పెండింగ్ లో ఉన్న పలు కేసులను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అమడగూరు మండ లం లోని ప్రజల జీవన పరిస్థితులు, రైతులు ఏఏ పంటలు మీద ఆధారపడ్డారని, ఏ పండిస్తారు, వలసలు, తదితర వాటిపై ఎస్పీ మాధవరెడ్డి ఆరా తీశారు. అలాగే మండలం కర్ణాటక అత్యధిక సమీపంలో ఉన్నందువలన కర్ణాటక లిక్కర్ పై ప్రత్యేక నిఘా ఉంచాలని సిబ్బందికి ఆదేశిం చారు. పోలీసు సిబ్బం ది వారానికి రెండు సార్లు మండల పరిధి లోని ప్రతి గ్రామంలో పర్యటించి సమస్యా త్మకంగా గ్రామాలపై ప్రత్యేక నిఘా ఉంచా లని సూచించారు. త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల పోలింగ్ బూత్ లను పరిశీలించి సమస్యా త్మక పోలింగ్ బూతు లను గుర్తించి నివేది కలు పంపాలన్నారు. అలాగే మండలంలో సరిహద్దు గ్రామాలలో చెక్ పోస్ట్ లు కర్ణాటక మద్యం, గుట్కా తది తర వాటిని అడ్డుకట్టు వేయాలని సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం పోలీస్ సిబ్బంది, మహి ళ పోలీసులతో సమా వేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి వాసుదేవన్, నల్లమాడ సిఐ రాజేంద్రనాథ్ యాదవ్, ఎస్సై బలరామయ్య, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
నార్పల, కూడేరు, యల్లనూరు,
విడపనకల్లు, పుట్లూరు

## బంగ్లాదేశ్ జమాత్ ప్రతినిధులతో నగర మేయర్

### – రాష్ట్ర సుభిక్షం కోసం ప్రత్యేక దువా చేసిన మౌలానాలు



అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ : అనంతపురం నగరంలోని చాందిని మసీదులో బంగ్లాదేశ్ జమాత్ ప్రతినిధులు రావడంతో వారిని నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారితో కలిసి ప్రత్యేక దువా ను ఆచరించారు. అల్లా మార్గం అనుసరించి మొహమ్మద్ ప్రవక్త సూచించిన మార్గంలో నడిపేందుకు తోడ్పాటును అందించాలని కోరారు. ఈ సందర్భంగా జమాత్ ప్రతినిధి ఇదాయతుల్లా మాట్లాడుతూ అల్లాహ్ సూచనల మేరకు ఇతరుల పట్ల దయా గుణాన్ని ప్రేమ కరుణను కలిగి ఉండాలని తెలియజేశారు. ఖురాన్ ను పాటించాలని సన్మార్గం వైపుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ ఫయాజ్, బంగ్లాదేశ్ జమాత్ సభ్యుడు యూనుస్, కార్పొరేటర్లు మదని ఇసాక్, చాందిని మసీదు ముతవల్లి రఫీక్, అనంతపురం జమాత్ సభ్యులు జిలాన్, మసూద్, షేక్షావలి, షబ్బీర్ జిలాన్ తదితరులు పాల్గొన్నారు.

## జనవరి 6 నుండి సమ్మెలోకి మున్సిపల్ కార్మికులు

అంతపురం రూరల్ మేజర్ న్యూస్ : మున్సిపల్ అవుట్సోర్సింగ్ కార్మికుల సమస్యలపై జనవరి 6 నుండి సమ్మెలోకి వెళ్ళనున్నట్లు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు పేర్కొన్నారు. గురువారం నగరంలో నీలం రాజశేఖర్ రెడ్డి భవన్లో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్ గౌడ్ మాట్లాడుతూ మున్సిపల్ అవుట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేసి జగన్మోహన్ రెడ్డి మాటనిలుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నగర ప్రధాన కార్యదర్శి కృష్ణుడు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు జి.చిరంజీవి,కోశాధికారి వేణుగోపాల్, జిల్లా సమితి సభ్యులు రామాంజినేయులు,ప్రసాద్, పాల్గొన్నారు.

# నిబంధనలు ఉల్లంఘించిన స్కూల్‌పై చర్యలు తీసుకోవాలి

**-ఎంఈఓ దృష్టికి తీసుకెళ్లిన ఫలితం లేదు**
**-ఏఐఎస్బి జిల్లా ప్రధాన కార్యదర్శి పోతులయ్య ధ్వజం**






**ధర్మవరం మేజర్ న్యూస్ :** ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న వంశీకృష్ణ నోబెల్ స్కూల్ యాజమాన్యంపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఏఐఎస్బి జిల్లా ప్రధాన కార్యదర్శి పోతులయ్య డిమాండ్ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న ఆ పాఠశాల తీరుపై సాక్షాలతో సహా మీడియా ముందు ఉంచారు. సందర్భంగా పోతులయ్య మాట్లాడుతూ ధర్మవరం పట్టణంలోని వంశీకృష్ణ నోబుల్ స్కూల్ విద్యా సంస్థ యాజమాన్యం ప్రభుత్వ నిబంధనలో తుంగలో తొక్కి జీవో నెంబర్ వన్ సెక్షన్ 8 ప్రకారం ప్రైవేట్ పాఠశాలలకు ఇచ్చినటువంటి రేకగ్నేషన్లో ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ అని పెట్టుకోవాలే తప్ప ఎటువంటి టెక్నో ఈ టెక్నో నోబుల్స్ ఇలా ఇతర పేర్లను పెట్టకూడదనే ప్రభుత్వ నిబంధనలో ఉన్నాయన్నారు. ప్రభుత్వ నిబంధనలు సైతం లెక్కచేయకుండా ఇష్టానుసారం వంశీకృష్ణ స్కూల్ యాజమాన్యం వివరించడం చూస్తుంటే విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేసినట్లేనన్నారు. విద్యార్థులు తల్లిదండ్రులకు మోసం చేసే యాజమాన్యంపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా పాఠశాలలో ఐఐటి స్పెషల్ క్లాస్ పేరుతో యాజమాన్యం నిలువు దోపిడీ చేస్తోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఐఐటి క్లాసులు చెబుతామంటూ దాదాపుగా రూ.6000 నుంచి 10000 రూపాయలు ఒక్కోవిద్యార్థినుంచి ఫీజులు వసూలు చేసారన్నారు. అయితే ఒక విద్యార్థికి కేవలం రెండు నోట్ పుస్తకాలు ఇచ్చి చేతులు దులుపుకున్నారే తప్ప ఇప్పటికి కూడా ఒక్క క్లాస్ కూడా పిల్లలకు తీసుకున్న పాపాన పోలేదని ఆయన విమర్శించారు. చదువుల పేరుతో విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్న వంశీకృష్ణ నోబెల్ స్కూల్ పై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇలాంటి ఫీజు దోపిడీనీ వెంటనే అడ్డుకట్ట వేసి వసూలు చేసిన సొమ్మును తిరిగి విద్యార్థులకు ఇవ్వాలని ఆల్ ఇండియా స్టూడెంట్ బ్లాక్ విద్యార్థి సంఘం తరుపున డిమాండ్ చేస్తున్నామన్నారు. లేనిపక్షంలో విద్యార్థి సంఘాల తరపున అ పాఠశాల ముందు ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందని ఆయన తీవ్రస్థాయిలో హెచ్చరించారు. ఆ పాఠశాలను వెనుకేసుకొస్తున్న స్థానిక విద్యాశాఖ అధికారులపై ఉన్నతాధికారులకు సైతం ఫిర్యాదు చేయడానికి సిద్ధంగా ఉన్నామని ఆయన పేర్కొన్నారు. మండల విద్యాశాఖ అధికారి ఆ పాఠశాలను తనిఖీ చేసి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థి సంఘం నాయకులు పాల్గొన్నారు.

# విద్యుత్ చార్జీల పెంపు తక్షణమే ఉపసంహరించుకోవాలి

**- బీజేపీ నాయకులు**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే ఉపసంహరించుకోవాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బుదిలి సుదర్శన్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బుధవారం బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు అన్ని అసెంబ్లీలో కేంద్రాలలో నిరసన కార్యక్రమాలలో భాగంగా అసెంబ్లీ కన్వీనర్ గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ధర్మవరం రెవిన్యూ డివిజన్ అధికారి కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, ఆర్డీఓకు డిమాండ్ల తో కూడిన వినతిపత్రాన్ని అందచేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గతంలో ప్రతిపక్షం లో ఉన్నపుడు విద్యుత్ చార్జీలు పెంచబోమని ప్రధానమైన హామీ ఇచ్చినటు వంటి జగన్మోహనరెడ్డి, అధికారం లోకి వచ్చిన తరువాత తొమ్మిది సార్లు విద్యుత్ చార్జీలు పెంచడం ఎంతవరకు సమంజసం? అని ప్రశ్నించారు.గతం లో ఆయన ప్రతిపక్షం లో ఉన్నపుడు ధర్మవరం లో చేపట్టిన చేనేత దీక్ష లో జగన్ ఇచ్చిన హామీ ఏమైంది అని ప్రశ్నించారు. విద్యుత్ చార్జీలు పెంచడం వలన సామాన్య ప్రజానీకం తో పాటు పరిశ్రమ యజమానులు కూడా తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పెంచిన విద్యుత్ చార్జీల భారాన్ని ఉప




సంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో భవిష్యత్ లో బీజేపీ ప్రజా ఉద్యమాన్ని పెద్దఎత్తున చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జాతీయ కౌన్సిల్ సభ్యులు అంబటి సతీష్ కుమార్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు జింకా, చంద్రశేఖర్, సాకే ఓబిలేసు, గొట్లూరు. చంద్ర, పట్టణ అధ్యక్షులు డిష్ రాజు, అసెంబ్లీ కో కన్వీనర్ చట్టా నారాయణ స్వామి, చేనేత సెల్ రాష్ట్ర కమిటీ సభ్యులు గుండా పుల్లయ్య, కిసాన్ మోర్చా రీసెర్చ్ సెల్ కో కన్వీనర్ ప్రకాష్ నాయుడు, పట్టణ ప్రధాన కార్యదర్శి రాప్తాటి. రాము , యువమోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణ స్వామి, మైనారిటీ మోర్చా జిల్లా కార్యదర్శి నబిరసూల్, తాడిమర్రి మండల అధ్యక్షులు పోతలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం మైనార్టీలకు

# పరిటాల కుటుంబం రుణపడి ఉంటుంది

**-యాసీన్ సూర ఫోటో ఫ్రేమ్ పంపిణీకి శ్రీకారం చుట్టిన పరిటాల శ్రీరామ్**
**-సార్వత్రిక ఎన్నికల్లో పరిటాల శ్రీరామ్‌ను ముస్లిం మైనార్టీలు ఆశీర్వదించండి**
**-టిడిపి నాయకులు పిలుపు**



**ధర్మవరం మేజర్ న్యూస్ :** ధర్మవరంనియోజకవర్గ తెదేపా అభ్యర్థి పరిటాల శ్రీరామ్ సూచనల మేరకు ధర్మవరం నియోజకవర్గ తెదేపా నాయకులు,ధర్మవరం నియోజకవర్గంలో గల ముస్లిం మైనార్టీ కుటుంబాలకు ముస్లిం మైనార్టీలు ఎంతో పవిత్రంగా భావించే యాసీన్ సూర ఫోటో ఫ్రేమ్ ల పంపిణీ కార్యక్రమాన్ని టిడిపి నాయకులు బుధవారం ప్రారంభించారు ఈ సందర్భంగా ధర్మవరం పట్టణంలో గల 40 వ వార్డ్ తారకరామాపురం నందు యాసీన్ సూరఫోటో ఫ్రేమ్‌ల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ కమతం కాటమయ్య, ఫణి కుమార్, వార్డ్ ఇంచార్జ్ అశోక్, రాళ్లపల్లి షరీఫ్, నాగూర్ హుస్సేన్, శ్రీశైలం పురుషోత్తం గౌడ్, పరిచే సుధాకర్, కుల్లాయప్ప తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెదేపా నాయకులు మాట్లాడుతూ ధర్మవరం నియోజకవర్గంలో గల ముస్లిం మైనార్టీలకు పరిటాల కుటుంబం ఎంతో రుణపడి ఉందని, పరిటాల రవీంద్రహయాం నుంచి పరిటాల కుటుంబానికి ముస్లిం మైనారిటీలు అండగా ఉన్నారని,ఈసందర్భంగా తెదేపా నాయకులు గుర్తు చేసుకున్నారు. ధర్మవరం నియోజకవర్గ తెదేపా అభ్యర్థి పరిటాలశ్రీరామ్ ముస్లిం మైనార్టీల అభివృద్ధి కోసం కట్టుబడి ఉన్నారని,వచ్చేది తెదేపా ప్రభుత్వమేనని తెదేపా ప్రభుత్వం వచ్చిన వెంటనే ధర్మవరం నియోజకవర్గంలో ముస్లిం మైనార్టీల అభివృద్ధికి కృషి చేయడానికి పరిటాల శ్రీరామ్ పట్టుదలగా ఉన్నారని ఈ సందర్భంగా తెదేపా నాయకులు తెలియజేశారు. ముస్లిం మైనార్టీల అభివృద్ధిని ఆకాంక్షిస్తూ ముస్లిం మైనార్టీలు ఎంతో పవిత్రంగా భావించే యాసీన్ సూర ఫోటో ఫ్రేమ్ లను నియోజకవర్గంలో గల ముస్లిం మైనార్టీ కుటుంబాలకు అందజేసే కార్యక్రమానికి పరిటాల శ్రీరామ్ శ్రీకారం చుట్టారని తెదేపా నాయకులు పేర్కొన్నారు.

# ఘనంగా అయ్యప్ప స్వామి మండల పూజోత్సవం

**- గురుస్వామి విజయ్ కుమార్**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని కేశవ నగర్ నందుగల నూతనంగా నిర్మిస్తున్న శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం నందు బుధవారం గురుస్వామి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా అయ్యప్ప భక్తుల నడుమ మండల పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విజయకుమార్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా అయ్యప్ప స్వామి మహిమలు ఉన్నాయని, అయ్యప్ప స్వామిని నమ్మిన ప్రతి ఒక్కరికి కష్టాలు తొలగి మంచి జీవితాన్ని స్వామి ప్రసాదించడం జరుగుతుందని తెలిపారు. ఆలయ ఆవరణమంతా వివిధ పూలమాలలతో అలంకరణ, అయ్యప్ప స్వామి, వినాయకుడు, సుబ్రహ్మణ్యస్వామి విగ్రహాలకు కూడా చేసిన అలంకరణ భక్తాదులను విశేషంగా ఆకట్టుకుంది. సాంప్రదాయ పద్ధతిలో గురుస్వామి ఆధ్వర్యంలో భజన కార్యక్రమాలు, అయ్యప్ప సంగీత పాటలు అందర్నీ భక్తి మార్గంలో ముంచేశాయి. తదుపరి మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమానికి వందలాదిమంది ప్రజలతోపాటు అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు. గురు స్వామి మాట్లాడుతూ జనవరి ఒకటవ తేదీ అనునది ఆంగ్ల నూతన సంవత్సరం అవుతుందని, ఆ రోజులు ఎవ్వరూ కూడా నూతన సంవత్సరంగా భావించవద్దని, హిందువులకు నూతన సంవత్సరం ఉగాది పండుగ అవుతుందని వారు తెలిపారు. ఆ ఉగాది పండుగ రోజే పట్టణ ప్రజలు అయ్యప్ప భక్తులు ఘనంగా నిర్వహించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప భక్తాదులు, పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని, మండల పూజ వేడుకను విజయవంతం చేశారు.

## 3వరోజు పంచముఖ

# ఆంజనేయ స్వామి ప్రతిష్ట మహోత్సవాలు



**ధర్మవరం మేజర్ న్యూస్.** ధర్మవరం పట్టణంలోని చెలిమి వద్ద పురాతన ఆంజనేయస్వామి దేవాలయం నందు పంచముఖ ఆంజనేయ స్వామి ప్రతిష్ట మహోత్సవాల్లో భాగంగా మూడవరోజు అత్యంత భక్తిశ్రద్ధల మధ్య కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయ చెలిమి జీర్ణోదరణ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ సీతారామ లక్ష్మణ పంచముఖ ఆంజనేయ స్వామి మరియు ద్వాదశ జ్యోతిర్లింగ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాలు బుధవారం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. ఉదయం కలస పూజ, రుద్రాభిషేకం, అరుణహోమము, దీక్ష హోమము, నవగ్రహ హోమములు, నక్షత్ర హోమములు, లఘు పూర్ణాహుతి తదితర కార్యక్రమాలు నిర్వహించగా సాయంత్రం సాయం దీక్షా హోమము, ద్వాదశ మన్యు సూక్త హోమము వంటి కార్యక్రమాలు నిర్వహించారు. 29వ తేదీన వేలాదిమంది భక్తాదుల సమక్షంలో ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాలు అత్యంత భక్తిశ్రద్ధల మధ్య నిర్వహించేందుకు నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గద్దం పార్థసారథి, పల్లె వేణుగోపాల్ ,సోలిగాల వెంకటేశు, బండారు శ్రీనివాసులు, డిఎం సుందరేషన్, హేమంత్ కుమార్ , పూడుగుండ్ల వెంకట నరసింహులు, ఎల్లారి నాగభూషణం, మామిళ్ళ రంగనాయకులు, జీవి ప్రసాద్, కోనేటి వెంకటేశు, సేపూరి మహేష్, డి ఏ రాజకుమార్ ,కోటం బాబు, బండ్లపల్లి వెంకట జయప్రకాష్ ,పొట్టా మునేష్ ,మామిళ్ళ తులసి ప్రసాద్, లక్ష్మీ పతి , పుల్లా ఆదినారాయణ, రుద్రామాధవ, పిల్లి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు మాకు న్యాయం చేయండి



**రొద్దం, మేజర్ న్యూస్ :** పెద్ద కోడి పల్లి గ్రామంలో దేవర లింగప్ప కుటుంబ సభ్యులు మా ఇంటికి వెళ్లే రస్తాను ఆక్రమించుకుని బండలు పాతారని అధికారులు మాకు న్యాయం చేయండి అని నాగ రంగమ్మ, సరస్వతమ్మ, అక్కమ్మలు, కోరారు. రొద్దం మండలం పెద్ద కోడి పల్లి గ్రామంలో 2018 సంవత్సరం నుండి రస్తా వివాదం నడుస్తుంది. ఇరువర్గాలు కోర్టుకు వెళ్లగా నాగ రంగమ్మ వర్గీయుల వైపు అనుకూలంగా తీర్పురాగా దేవర లింగప్ప కుటుంబ సభ్యులు దౌర్జన్యంతో రస్తాను ఆక్రమించుకుని బండలు పాతారని వారు ఆరోపించారు. సత్యసాయి జిల్లా కలెక్టర్, ఎస్పీ, పెనుగొండ సబ్ కలెక్టర్, డి.ఎస్.పి, రొద్దం రెవెన్యూ అధికారులకు విన్నవించిన మాకు న్యాయం జరగలేదని వాపోయారు. మా ఇంటికి దారి కల్పించాలని మహిళలు వేడుకుంటున్నారు. మూడు నెలలుగా కుళాయి కనెక్షన్ కూడా లేకుండా చేయడంతో నీటికి ఇబ్బందికరంగా మారిందని తెలిపారు.

# పెట్రోలు బంకుల్లో కల్తీమయం

**– కొలతల్లో తేడాలు – ట్యాంకుల్లోకి చేరుతున్న నీళ్లు – ఆందోళనలో వాహన దారులు**



రాయదుర్గం టౌన్ న్యూస్ : ధనార్జనే లక్ష్యంగా.. బంకు యజమానులు పెట్రోల్, కల్తీ చేస్తూ జేబులు నింపుకుంటున్నారు. మరికొందరు నిబంధనల కు పాతరా వేసి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. ఈ కల్తీ పెట్రోల్, వాడకంతో వాహనాలు మొరాయించడం.. వాటి లైఫ్ టైం తగ్గిపోవడంతోపాటు రిపేర్ చేయించేందుకు వెళ్తే షోరూంలలో.వేలల్లో వినియోగదారుడి జేబుకు చిల్లు పడుతున్నాయి దీనిపై ఎన్ని విమర్శలు వస్తున్నా. ఇలాంటి సంఘటనే రాయదుర్గం పట్టణంలోని సమీపంలోని పెట్రోల్ బంక్‌లో ఇటీవల చోటుచేసుకుంది. ఇలాంటి. కల్తీలు జరగకుండా అధికారులు చొరవ తీసుకొని వెంటనే చర్యలు చేపట్టాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు .

## వ్యూహం సినిమాను అడ్డుకుంటాం..

**– మండల తెలుగు యువత అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్**



తనకల్లు, మేజర్ న్యూస్ : ప్రతిపక్షాల పార్టీ నాయకులను కించ పరిచే విధంగా తీసిన వ్యూహం సినిమాను అడ్డుకుంటామని తన కల్లు మండల తెలుగు యువత అధ్యక్షుడు తెలిపారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీ నాయకులను కించప రిచే విధంగా ము ఖ్యంగా తెలుగుదేశం పార్టీని విమర్శిస్తూ కించపరిచే విధంగా సినీ నిర్మాత రామ్ గోపాల్ వర్మ సినిమా తీస్తున్నాడని వీటిని ఆపకపోతే భవిష్య త్తులో ఇలాంటి సిని మాలు తీసిన రాంగో పాల్ వర్మ తగిన మూ ల్యం చెల్లించక తప్పదని వ్యూహం సినిమాలో చంద్రబాబు నాయుడు, తెలుగు దేశం పార్టీ నాయకులు జనసేన నాయకులు పవన్ కళ్యాణ్ ని అసభ్యంగా ట్విట్టర్లో షేర్ చేయడం రామ్ గోపాల్ వర్మ తగదని ఒకరి మనోభావాలను కించపరిచే విధంగా చేస్తే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుం దని హెచ్చరించారు.

## నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన తెదేపా నాయకులు



బుక్కపట్నం మేజర్ న్యూస్ : బుక్కపట్నం మండల కేంద్రమైన కోట వీదిలో ఉన్న శివాలయం దగ్గర తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుల చేతుల మీదుగా తెలుగు దేశం పార్టీ 2024 నూతన సంవత్సర క్యాలెండర్ ని ఆవిష్కరించారు సందర్భంగా శ్రీ సత్య సాయి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి సామకోటి ఆదినారాయణ మాట్లాడుతూ కలియుగ ప్రత్యక్ష దైవం భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి అడుగుజాడల్లో సేవే మార్గం ప్రేమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ సమాజానికి అందించాలని రాబోయే కొత్త సంవత్సరం 2024 ఎలక్షన్లలో తెలుగుదేశం పార్టీ అత్యధిక సీట్లను గెలిపించి మరొకసారి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా చూడాలని ప్రతి ఒక్క కార్యకర్త రాబోవు సంవత్సరంలో వకింత కష్టపడి పని చేయాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మల్రెడ్డి నియోజకవర్గ మహిళా ఉపాధ్యక్షురాలు లావణ్య గౌడ్ పుట్టపర్తి నియోజకవర్గం ఎస్సీ సెల్ మహిళ అధ్యక్షురాలు యశోద రాయుడు మైనార్టీ నాయకులు సయ్యద్ బాషా మైనార్టీ ఫోక్ పర్సన్ వాజీ భాష రైతు సంఘం కార్యదర్శి ఈశ్వరయ్య కేశవ మాజీ ఎంపీటీసీ రామకృష్ణ బండి నారాయణస్వామి బండి మంజుస్వామి బూత్ కన్వీనర్ క్యాంటీన్ రవి నాగరాజు పిట్ల రమణ శ్రీనివాసులు పోతన్న నారాయణప్ప చంద్రశేఖర్ గోల్డ్ షాప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బకాయిలను వెంటనే విడుదల చేయాలి..

**కదిరి, మేజర్ న్యూస్:** ఆర్థిక బకాయిల విడుదల కోసం రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ బుధవారం కదిరి డివిజన్ ఆధ్వర్యంలో యుటిఎఫ్ చేపట్టిన దశలవారి పోరుబాట లో కదిరి తహసీల్దార్ కార్యాలయాల ఎదుట నిరసన తెలిపారు. నిరసనలో జిల్లా కోశాధికారి డి. శ్రీనివా సులు, జిల్లా కార్యదర్శి తాహెర్ వలి మాట్లా డుతూ రాష్ట్ర ప్రభు త్వం ఉద్యోగ, ఉపా ధ్యాయులకు దాదాపు 18 వేల కోట్ల రూపాయల ఆర్థిక బకాయి లు చెల్లించలేక నిలిచి పోయాయన్నారు. గత ఒకటిన్నర సంవత్స రంగా ఉద్యోగ ఉపా ధ్యాయుల పిఎఫ్, ఏపీ. జి. ఎల్. ఐ, ఈ ఎల్, మెడికల్ రీయం బర్స్మెంట్ మొదలగు పైళ్ళకు సంబంధించిన బకాయిలు విడుదల కాలేదన్నారు. ఎన్నెన్నో అవసరాల కోసం ఉపాధ్యాయులు దాచుకున్న డబ్బులను అవసరానికి పొందలేని దుస్థితి ఏర్పడుతోందని, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కళ్ళు తెరచి తక్షణం స్పందిం చి ఆర్థిక బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండు చేసారు. ప్రభుత్వం స్పందించకపోతే జనవరి 3న జిల్లా కేంద్రాలలో 12 గంటల ధర్నా, జనవరి 9 – 10 తేదీలలో రాష్ట్ర కేంద్రం విజయవాడలో 36 గంటల ధర్నాకు పిలుపునిచ్చిందని, ఈ ధర్నాలో ఉపాధ్యా యులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో అదేవిధంగా డిప్యూటీ తహసిల్దార్ కు ఆర్థిక బకాయిల వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సమా వేశంలో జిల్లా కోశాధి కారి డి.శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి తాహెర్ వలి, మధు సూదన, భార్గవ, జబివుల్లా, కిషోర్, ఫయాజ్, బ్రహ్మేంద్ర, రవి వర్ధన్ రెడ్డి, నజీర్ భాష, ఆజం భాష, రియాజ్, రాంప్రసాద్ నాయక్, ఖాజా మొహిదీన్, రమణ నాయక్, చైతన్య, సునీల్ కుమార్, వెంగమ నాయుడు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



# పాదయాత్రలో మాట ఇచ్చావు.. అధికారంలోకి వచ్చాక మరిచావా అన్న..

**– సమ్మెలో పారిశుధ్య కార్మికుల మెర**
**– కార్మికులకు మాజీ ఎమ్మెల్సీ గుండుమల సంఘీభావం**

**మడకశిర మేజర్ న్యూస్** : ఏరు దాటిన అనంతరం తెడ్డు తేలేసినట్టు పాదయాత్ర లో మాకు మంచి చేస్తానంటి వి తీరా అధికారం లోకి వచ్చాక మాట మరిచారా అన్న అంటు ఆరోపిస్తు పారిశుధ్య కార్మి కార్మికులు చేపట్టిన సమ్మె రెండో రోజు కు చేరింది. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతు పాదయాత్ర , ఎన్నికల ప్రచారంలో అనేక హామీలు ఇచ్చిన జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని గాలికి వదిలేశారనిమండిపడ్డారు. జగన్ సర్కారు అధికారం చేపట్టిన కాటి నుండి తమ సమస్యలనుపరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నప్పటి కీ పట్టించుకోవడం లేదని ఆరోపించారు .నెలకు 18,500 కనీస వేతనం అందించాలనికోరారు .మున్సిపల్ ఆప్కాస్ ఉద్యోగులు, కార్మికులకు ఉద్యోగ విరమణ ప్రయోజనాలు, గ్రాట్యుటీ, అందించాలని తెలిపారు. కార్మికులు చేపట్టిన సమ్మె కు టిడిపి నియోజకవర్గం సమన్వయ కర్త గుండుమల తిప్పేస్వామి మద్దతు తెలుపుతూ సంఘీభావం తెలిపారు. కార్మికుల న్యాయ పర మైన సమస్యలను పరిష్కరించడంలో మెండి వైఖరి ప్రదర్శించక వెంటనే పరిష్కరించాలని ఆయన తెలిపారు. ఈయన వెంట రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి , పట్టణ అధ్యక్షుడు మనోహర్,జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షుడు భక్తర్, టీడీపీ సీనియర్ నాయకులు సుబ్బారెడ్డి కల్లప్ప,కన్వీనర్ లక్ష్మీనారాయణ, కౌన్సిలర్స్ ఉమా శంకర్, శ్రీనివాస్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నాగరాజు, నియోజకవర్గం డాక్టర్స్ సెల్ అధ్యక్షుడు కృష్ణమూర్తి ,భూత్ ఇంచార్జ్ సోమశేఖర్ రెడ్డి ,వైజాగ్ రమేష్ , నియోజకవర్గ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు బాదిపల్లప్ప , టీడీపీ యువకులు మంజునాథ, బుల్లెట్ శంకర్ , మంజు , చిక్కన్న ,తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ కార్మికులకు జగన్ ఇచ్చిన హామీలు అమలు చేయాలి

**– సిఐటియు పట్టణ కార్యదర్శి పైపల్లి గంగాధర్**



**పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తన పాదయాత్రలో మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సిఐటియు పట్టణ కార్యదర్శి పైపల్లి గంగాధర్ డిమాండ్ చేశారు. బుధవారం మున్సిపల్ కార్యాలయం ముందు చేపట్టిన కార్మికుల నిరవధిక సమ్మె రెండో రోజు కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు గొంతెమ్మ కోరికలు ఏమి కోరలేదని స్వయంగా ముఖ్యమంత్రి జగన్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతున్నారన్నారు. పారిశుద్ధ్య కార్మికులు, డ్రైనేజీ, ఇంజనీరింగ్ కార్మికులు అవుట్సోర్సింగ్ విధానం రద్దుచేసి పర్మినెంట్ కార్మికులుగా నియమించాలని తాము డిమాండ్ చేస్తున్నామన్నారు. కనీస వేతనం 26000 ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని ఆ తీర్పును అమలు చేయాలన్నారు. మున్సిపల్ కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించే వరకు ఈ సమ్మె కొనసాగుతుందన్నారు. కార్మికులు సమ్మె కొనసాగించడంతో పారిశుధ్యం లోపం పొట్ట వచ్చినట్లు పట్టణంలో కనిపిస్తోందన్నారు. ఎక్కడ చూసినా డ్రైనేజీ మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తున్నాయన్నారు, పరిశుభ్రతకు మారు పేరుగా ఉన్న పుట్టపర్తిలో ఎక్కడ చూసినా పారిశుద్ధ్యం లోపించిందని జిల్లాలో ఉన్నత అధికారులు ఉన్నప్పటికీ ఈ సమస్య పట్టించుకోకపోవడం అన్యాయం అన్నారు. మృతి చెందిన కార్మిక కుటుంబాలలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు వారికి వర్తింపచేయాలని ఆయన కోరారు. కార్మికుల సమ్మెకు టిడిపి, జనసేన నాయకులు మద్దతు ప్రకటించి బైఠాయించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల సమస్యలను ప్రభుత్వం స్పందించి పరిష్కారం చేయాలని వారి సమ్మెకు తాము సంపూర్ణ మద్దతు ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, జనసేన జిల్లా కార్యదర్శి అబ్దుల్లా, నియోజకవర్గ నాయకులు రాము, డాక్టర్ తిరుపతేంద్ర, మున్సిపల్ కార్మికుల యూనియన్ నాయకులు రామయ్య, పెద్దన్న, గోవిందు, నరసింహులు,వెంకటేశు, నాగార్జున, పోతులయ్య పాల్గొన్నారు.

## రాజధానిగా అమరావతినే కొనసాగించాలి

**– తెలుగు యువత, టీఎన్ఎస్ఎఫ్ నాయకులు**

అనంతపురం సిటీ మేజర్ న్యూస్ : రాష్ట్ర రాజధానిగా అమరావతినే కొనసాగించాలని తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటప్ప, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు లక్ష్మీ నరసింహ డిమాండ్ చేశారు. బుధవారం వారు నగరంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాడు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని అమరావతి రాజధానిగా ఏర్పాటు చేసి పరిపాలన చేయాలని నిర్ణయం తీసుకుంటే 2019 ఎన్నికల్లో మాయమాటలు చెప్పి ముఖ్యమంత్రి హోదాలో కూర్చున్న జగన్మోహన్ రెడ్డి కేవలం స్వార్థపూరితమైన నిర్ణయాలతో రాష్ట్రాన్ని మూడు ముక్కలుగా చేసి పరిపాలించాలనుకోవడం చాలా దుర్మార్గం అన్నారు.ఈ నిర్ణయాన్ని రాష్ట్ర ప్రజలందరూ కూడా తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఉంటే అమరావతి ప్రజలు కూడా దాదాపు వెయ్యి రోజులు దాటినా కూడా వారి బాధను కూడా పట్టించుకోకుండా ప్రజల మధ్య ప్రాంతాల మధ్య జిల్లాల మధ్య చిచ్చు పెడుతూ రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన వ్యక్తి సైకో రెడ్డి అని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటప్ప ,టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకుడు సాకే లక్ష్మీ నరసింహ, గుత్తా ధనంజయ నాయుడు, చీరాల నరేష్, నారాయణ స్వామి, శివ, నరేష్ పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే ఇంటిముందు అంగన్వాడీల ధర్నా

రాయదుర్గం టౌన్ న్యూస్ : పట్టణంలో అంగన్వాడీలు ఏర్పాటు చేసిన శిబిరం నుండి రాయదుర్గం నియోజకవర్గం లోని ఐదు మండలాల అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లతో కలిసి బుధవారం ఆర్ అండ్ బి అతిథి గృహం నుండి కనేకల్ రోడ్డు మీదుగా ఎమ్మెల్యే ఇంటి వరకు ర్యాలీ చేపట్టారు. అనంతరం ఎమ్మెల్యే ఇంటి ముందు గంటపాటు ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ధర్నా అనంతరం ఎమ్మెల్యే గారు అందుబాటులో లేకపోవడంతో డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎమ్మెల్యే పిఏ కి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎం బాల రంగయ్య ముఖ్య అతిధి గా హాజరయ్యారు. ఈ ధర్నాలో రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి వర్కర్ల పట్ల అనుసరిస్తున్నటువంటి నిర్లక్ష్యపు ధోరణిపై నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిఐటి జిల్లా సహాయ కార్యదర్శి బి మల్లికార్జున, సిపిఎం సీనియర్ నాయకులు నాగరాజు, సిపిఎం నాయకులు మధు రమేష్, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు లోకేష్, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఎం మల్లికార్జున, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాయదుర్గం ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శులు గోవిందమ్మ మేరీ రాధమ్మ, కనేకల్ ప్రాజెక్ట్ అధ్యక్ష కార్యదర్శులు పార్వతి లావణ్య మరియు ఆయ మండలాల సెక్టర్ లీడర్లు, అంగన్వాడీ వర్కర్లు హెల్పర్లు పాల్గొన్నారు.





## సంక్షేమ పథకాల లబ్ధికి ఈ పంట నమోదే ప్రామాణికం

ఉరవకొండ, మేజర్ న్యూస్ : రబీలో సాగు చేసిన ప్రతి పంటను రైతులు ఈ పంటనమోదులో తమ పంట వివరాలను నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి శుభకర్ రైతులకు అవగాహన కల్పించారు. మండల పరిధిలోని రాకెట్ల రైతు భరోసా కేంద్రం పరిధిలో జరిగే ఈ పంట నమోదును ఏవో శుభకర్ క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించారు. పంట నమోదు ఆవశ్యకతను ఆయన రైతులకు వివరించారు. భవిష్యత్తులో ప్రభుత్వము అమలు చేసే వ్యవసాయ పథకాల లబ్ధి చేకూరాలంటే ఈ పంట నమోదు తప్పనిసరి అని తెలిపారు. రైతులు తమ పంటల వివరాలను ఈ పంట నమోదు చేయించుకోవాలని చెప్పారు. అదేవిధంగా ఈ కేవైసీ చేయించుకోవాలని కోరారు. గ్రామానికి చెందిన రైతు సుధాకర్ పప్పుశనగ పొలాన్ని పరిశీలించి, వ్యవసాయ సిబ్బందికి ఈ పంట నమోదు పట్ల సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీఈవో రామ్మూర్తి, పెన్నహొబిలం ఆలయ ధర్మకర్తల మండలి మాజీ చైర్మన్ అశోక్ కుమార్, రైతులు నాగరాజు, ఎర్రిస్వామి పాల్గొన్నారు.

## యూటీఫ్ నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎంఈఓ



తనకల్లు మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ తనకల్లు మండల శాఖ వారి ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ఎం ఆర్ సి వద్ద ఎంఈఓ లలితమ్మ, యూ. టి. ఎఫ్ జిల్లా కార్యదర్శి చెన్నూరు తాహిర్ , మండల అధ్యక్షుడు వి. సంతోష్ కుమార్, మండల ప్రధాన కార్య దర్శి కొలిమి ఖాజా మోహిద్దీన్ చేతుల మీదుగా 2024 డైరీ క్యాలెండర్ అధ్యాపక దర్శినీల ఆవిష్క రించారు. పద్ధతులు అధ్యయనం- అధ్యా పనం -సామాజిక స్పృహ అనే నినా దాలతో ఉపాధ్యాయ సమస్యల పరిష్కా రంలో ఎప్పుడూ కృషి చేస్తూ ఉంటుందని, ఉపాధ్యాయ పక్షపా తిగా మాత్రమే కాకుం డా సమాజం, విద్యా ర్థులను దృష్టిలో పెట్టుకొని యూటిఎఫ్ పదవ తరగతి విద్యా ర్థుల కోసం ప్రతి సంవత్సరం అనుభవజ్ఞులైన ఉపాధ్యా యులతో రూపొం దించబడినటువంటి యూటీఎఫ్ మోడల్ పేపర్ ద్వారా విద్యా ర్థులకు కూడా ఎంతగా నో ఉపయో గకరమైనటువంటి మెటీరి యల్ను తయారు చేస్తూ ఉన్నదని కొనియా డారు. ఇటు ఉపాధ్యా యులకు విద్యార్థులకు చేయూతను అందిస్తున్నటువంటి ఆంధ్ర ప్రదేశ్ ఐక్య ఉపా ధ్యాయ ఫెడరేషన్ విద్యార్థులలో గుణా త్మకమైన విద్యను పెంపొందించడం కోసం కూడా కృషి చేస్తున్న దని ఎంఈఓ ఈ సందర్భంగా యూటీఫ్ నాయకులను ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి తాహిర్ వలి, మండల అధ్యక్షుడు వి సంతోష్ కుమార్. మండల ప్రధాన కార్యదర్శి ఖాజా మొహిద్దీన్,కార్యదర్శులు శివకుమార్,ఫరీదా ఫైరోజా మల్లికార్జున, యుగంధర్ రెడ్డి, వెంకటనారాయణ తదితర ఉపాధ్యాయులు హాజరై కార్యక్రమం విజయవంతం చేశారు.

# ఎమ్మెల్సీ శివరామిరెడ్డికి అంగన్వాడీల వినతి పత్రం



ఉరవకొండ, మేజర్ న్యూస్ : ప్రభుత్వం అంగన్వాడీల సమస్యలను పరిష్కరించి, తమకు సమాన పనికి సమాన వేతనం అందజేయాలని సిఐటియు ఏపీ అంగన్వాడి, వర్కర్స్ యూనియన్ ప్రతినిధులు శాసనమండలి సభ్యులు వై శివరామిరెడ్డిని కోరారు. బుధవారం నియోజకవర్గ పరిధిలోని వజ్రకరూర్ మండలం కొనకొండ్లలోని ఎమ్మెల్సీ స్వగృహానికి వెళ్లి సిఐటియు ప్రతి నిధులు ఆయనకు. వినతి పత్రం అంద జేశారు. ఎన్నో ఏళ్లకాలంగా చాలి చాలని వేతనాలతో విధులు నిర్వహిస్తూ జీవనాన్ని కొనసాగిస్తున్నామని, తమకు ఉద్యోగ భద్రత కల్పించి వేతనాలు పెంచే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని ఎమ్మెల్సీ శివరామిరెడ్డిని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ సమస్య ఏదైనా ఉంటే దానికి సమ్మె పరిష్కార మార్గం కాదని, కూర్చుని సామరస్యంగా చర్చించుకుంటే సమస్యలకు పరిష్కారం లభిస్తుందని సూచించారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చాలా విశాలమైన వ్యక్తిత్వం కలిగిన వారని, ఏ వర్గానికి కష్టం వచ్చినా దానిని శాశ్వతంగా పరిష్కరించే దిశగా అడుగులు వేస్తారని గుర్తు చేశారు. కాబట్టి సామరస్యంగా సమస్యలు పరిష్కరించుకునే దిశగా అంగన్వాడీలందరూ ముందుకు సాగాలని తెలిపారు. సమ్మె విరమించి ప్రభుత్వానికి సహకరించి ప్రజలకు తమ సేవలు అందించేందుకు కృషి చేయాలని ఎమ్మెల్సీ వై శివ రాం రెడ్డి అంగన్వాడీలను కోరారు. కార్యక్రమంలో సిఐటియు ఏపీ అంగన్వాడీ, వర్కర్స్ యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పనలో వైసిపి ప్రభుత్వం విఫలం



ఆనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పన లో వైసీపీ ప్రభుత్వం విఫలం చెందిందని బీసీ ఆర్ పి ఎస్ జాతీయ అధ్యక్షులు సాకే నరేష్ విమర్శించారు. బుధవారం నగరంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో సాకే నరేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉద్యోగ నోటిఫికేషన్లు లేక రోజుకో నిరుద్యోగి ఆత్మహత్య చేసుకుంటున్నారన్నారు. ప్రతి సంవత్సరం డిగ్రీ , ఇంజనీరింగ్ ఇతర కోర్సులు పూర్తి చేసుకున్న వారు 2.30 లక్షల మంది బయటకు వస్తున్నారని, తగినంతగా నైపుణ్య శిక్షణ దొరకడం లేదన్నారు. విద్యా, ఉపాధి అవకాశాలకు పెద్ద పీట వేస్తామని మాటలు కోటలు కట్టే సీఎం జగన్ రెడ్డి పరిశ్రమలను తరిమివేసి యువత భవితతో ఆడుకుంటడానికి నిరుద్యోగుల ఆత్మహత్య లే నిదర్శనమన్నారు. యువతకు నైపుణ్యం దూరం చేసి నిరుద్యోగులను తయారు చేయడంలో జగన్ సర్కార్ పోటీ పడుతోందన్నారు. 24 శాతం నిరుద్యోగ రేటుతో దేశంలో ఏపీ ప్రథమ స్థానంలో ఉందని జగన్ సర్కార్ కారణంగా పేద విద్యార్థులకు శిక్షణ కోసం వేళల్లో ఖర్చు చేసుకోవాల్సి వస్తుందని తెలిపారు. నిరుద్యోగులు ఆత్మహత్యలు ఎక్కువగా ఉన్న రాష్ట్రాల జాబితాలో ఏపీ 12వ స్థానంలో ఉంది ఓవైపు వయసు పెరుగుతుందని, మరోవైపు పట్టణాలు , నగరాల్లో ఏళ్ల తరబడి అద్దెలకు , శిక్షణలకు ఖర్చులు భరించలేక ఇబ్బంది పడుతూ వారి భవిష్యత్తును ప్రభుత్వం నాశనం చేసిందని వీటి పర్యవసానంగా రాష్ట్రంలో రోజుకో నిరుద్యోగి ఆత్మహత్య చేసుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ ఓడిస్తే జాబు వస్తుందని ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రచార కార్యదర్శి ఆవుల ప్రసాదు , నాగేంద్ర , గోపాల్ , రామంజి , మురళి, సింహాద్రి , అజిత్ తదితరులు పాల్గొన్నారు.

## దళితులకు అందని ద్రాక్ష అంబేద్కర్ భవన్

ఉరవకొండ, మేజర్ న్యూస్ : రెండు దశాబ్దాల క్రితం దళితుల స్వామూహిక శుభకార్యాల నిర్వహణకు దివంగత మంత్రి ఎం లక్ష్మీ దేవమ్మ చేతులు మీదుగా ప్రారంభించిన అంబేద్కర్ భవనం ప్రస్తుతం దళితుల అందని ద్రాక్ష గా మిగిలిపోయిందని, వీలైనంత త్వరగా భవనాన్ని అందుబాటులోకి తెస్తే, దళిత సామూహిక వివాహాది కార్యక్రమాలకు ఉపయుక్తంగా ఉంటుందని నూతన భీమ్ రావ్ ఎస్సీ కమ్యూనిటీ హాల్ కమిటీ ప్రతినిధులు ఆకాంక్షించారు. బుధవారం స్థానిక అంబేద్కర్ నగర్ లో ఉన్న అంబేద్కర్ భవన్ లో పట్టణానికి చెందిన దళిత ప్రతినిధులు సమీక్ష సమావేశం నిర్వహించారు. అంబేద్కర్ భవన్ అందుబాటులో ఉన్నా దళితులు వివాహాది శుభకార్యాలు చేసుకోలేని పరిస్థితులు నెలకొన్నాయన్న నిరుత్సాహాన్ని పలువురు వ్యక్తం చేశారు. కమ్యూనిటీ భవనాన్ని వినియోగం లోకి తెచ్చి ఇకనుంచి శు భవన నిర్వహణకు అవసరమైన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. భీమ్ రావ్ ఎస్సీ కమ్యూనిటీ హాల్ నూతన కమిటీ అధ్యక్షులుగా యం. కె మల్లికార్జున, ఉపాధ్యక్షులుగా టి. గంగాధర్, కార్యదర్శిగా యం. చెన్నకేశవులు, సహాయ కార్యదర్శులుగా ఓబులేసు, పెద్దన్న, ట్రెజరర్ గా రమేష్ బాబు ఏడుగురు సభ్యులను ఈసీ మెంబర్లుగా ఎన్నుకున్నారు. ప్రస్తుతం బీసీ హాస్టల్ గా కొనసాగుతున్న అంబేద్కర్ భవనాన్ని అధికారులు నూతన కమిటీకి అప్పగించాలని కోరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత ప్రతినిధులు మల్లికార్జున, ఎం రాజు, చెన్నకేశవులు, గంగాధర్, పెద్దన్న, రమేష్ బాబు, రామాంజనేయులు, మారుతి, తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ శాఖ కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : రాష్ట్ర విద్యుత్ శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర విద్యుత్ కాంటాక్ట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (జిబి3045)నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం నగరంలోని ప్రెస్ క్లబ్ లో ఉమ్మడి అనంతపురం అధ్యక్షులు రాష్ట్ర కోఆర్డినేటర్ పాల్తియా రవి నాయక్ ఆధ్వర్యములో రొద్దం హనుమంత రాయుడు అధ్యక్షతన జిల్లా కమిటీ సమావేశం బుధవారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ విద్యుత్ శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలను మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పరిశీలించి హెచ్ఆర్ కమిటీలు తీసుకునే నిర్ణయాలలో విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులకు సంబంధించి సమస్యలన్నీ పరిష్కరించమని హెచ్ ర్ కమిటీకి నోటు రూపంలో ఇందున శాఖ కార్యదర్శి కె. విజయనంద్ కి లిఖిత పూర్వకంగా పంపించడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. ప్రభుత్వం విందన శాఖ ఆధ్వర్యంలో మూడో పార్టీ విధానాన్ని రద్దు చేసి ఉద్యోగులకు నేరుగా జీతాలు చెల్లించాలన్నారు. పాదయాత్రలో సీఎం జగన్ ఇచ్చిన హామీ మేరకు విద్యార్హతను ఆధారంగా రెగ్యులరైజేషన్ చేస్తానన్న హామీని అమలు పరచాలని కోరారు. పిఆర్సిలో యాజమాన్యం తీసుకోవాల్సిన సర్వీస్ ఇంక్రిమెంట్స్ , డి ఎ , హెచ్ఆర్ఏ ఇన్సూరెన్స్, రిటైర్డ్ అవుతున్న కార్మికులకు గ్రాట్యూవిటీ అమలుకు సంబంధించి ప్రధాన నిర్ణయాలను అమలు చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా సెక్రటరీ చొప్ప చంద్ర శేఖర్ ,రాష్ట్ర కమ్యూనికేషన్ సెక్రటరీ మురళి, కో ఆర్డినేటింగ్ సెక్రటరీ ప్రసాద్ , డివిజన్ అధ్యక్షులు చంద్రప్ప లక్ష్మీనారాయణ రెడ్డి, సందీప్ , కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.

